THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 101958 సంపాదకుడు: ఎస్. నరోత్తంరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

నంపుటి: 19 నంచిక: 74 ** హైదరాబాదు, సోమవారం 21-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

యు. పి. విభజనకు డిమాండు పునరుద్ధరణ

లక్నో, మార్చి 20; పశ్చిమ ఉత్తర ప్రదేశ్; పరిసరాప్రాంతాల్లోని కొన్ని ప్రదేశాలు కలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచాలన్న డిమాండును తిరిగి ప్రభుత్వం ముందుకు తేలోనున్నట్లు కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ రాంచంద్రవకీల్ నేడిక్కడ తెలిపారు.

పంజాబ్ విభజననిర్ణయం ఈ డిమాండు పునరుద్ధరణకు ప్రోద్బలకమని భావించబడుతున్నది. ఈ డిమాండుకు చెందిన పాంతాల శాసనసభ్యులు 125 మంది మార్చి 28వ లక్నోలో సమావేశమౌతారట.

ప్రతి ఉద్యోగీ వ్యవసాయోన్ముఖంగా కృషిచేసే యంత్రాంగం

అధికోత్పత్తికి వ్యవసాయములో "రసాయనీకరణం"

కొవ్వూరుపద్ద కాస్టిక్‌సోడా యూనిట్‌కు ప్రారంభోత్సవముచేస్తూ శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఉద్బోధ

కొవ్వూరు, మార్చి 21

అధికాహారోత్పత్తికై వ్యవసాయంలో "రసాయనీకరణం" జరగడము అవసరమని ఆహార సమస్య అత్యధికంగా ఎరువుల వాడకము వల్లనే పరిష్కారం కాగలదని నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ కేంద్రఆహార-వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వక్కాణించారు.

ఇక్కడ ఆంధ్ర షుగర్స్ ప్రయివేట్ సంస్థవారు కొత్తగా నెలకొల్పిన కాస్టిక్‌సోడా యూనిట్‌కు కేంద్ర మంత్రి ప్రారంభోత్సవంచేశారు. ఆంధ్రదేశంలోని రైతులు ఆధునిక విధానాల ద్వారా క్రమంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నారని, వారి ఉపయోగానికి ప్రస్తుతం 18 లక్షలటన్నుల ఎరువులు మూడున్నర లక్షల టన్నుల పైచిలుకు అవసరముందని ఈ మొత్తం ఎరువులు దేశంమొత్తంలో అరుగుతున్న ఎరువుల ఉత్పత్తికి సమానం కావున ఆంధ్రప్రదేశ్‌లోని ధనికులు ఎరువుల కర్మాగారాలను స్థాపించి రైతుల ఎరువుల అవసరాలను తీర్చవలసిందని శ్రీ సుబ్రహ్మణ్యం అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పరిశ్రమల స్థాపనకు చాలా అవకాశాలున్నాయని, పరిశ్రమలను స్థాపించిన కర్మాగార ప్రభుత్వం జాతీయము చేస్తుందని ఆసవరంగా భయపడనవసరంలేదని, ప్రభుత్వం ప్రయివేటు ప్రభుత్వ రంగాలను సమానంగా ప్రోత్సహించగలదని మంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగములో తగిన అభివృద్ధితో ముందంజ వేస్తున్నది. ముఖ్యమంత్రి పరిశ్రమల ప్రగతికి కృషిచేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కూడా ఇప్పుడు పరిశ్రమల స్థాపనకు కృషి చేయడం సంతోషదాయకమని ఆయన ప్రశంసించారు.

పరిశ్రమల స్థాపనకు పరిపాలనాయంత్రాంగం అడ్డుకూడదని, విదేశాలలో ఒక ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండు సంవత్సరాలువడితే మనదేశంలో 7 సంవత్సరాలు కావడము పాలనా యంత్రాంగంలోని జాప్యమే నని మంత్రి విమర్శించారు.

దేశంలోని ఆర్థిక-సాంకేతిక అధికారాలు కొందరి చేతులలో కేంద్రీకరించబడితే చివరికి కర్మాగారాలకు దారితీయగలదని అభివర్ణించారు. సుబ్రహ్మణ్యం ఆర్థిక ప్రజాస్వామ్యమే మన ఆశయమని శ్రీ సుబ్రహ్మణ్యంఉద్ఘాటించారు.

ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

తరువాత మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాద్ ప్రసంగిస్తూ ఈ కాస్టిక్‌సోడా యూనిట్ రు. 2.5 కోట్ల పెట్టుబడితో స్థాపించబడిందని ఇక్కడ రోజుకు 30 టన్నుల కాస్టిక్ సోడా, 25టన్నులక్లోరిన్ ప్రాసెసింగ్. 50 టన్నుల హైడ్రోక్లోరిక్ ప్రాసెసింగ్ ఉత్పత్తి కాగలదని వెల్లడించారు.

రెండుసార్లు ధాన్యం లెవీ వసూలు

ఆహార మంత్రికి మెదకుజిల్లా మిల్లర్ల సంఘాధ్యక్షుని ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 20

మెదకుజిల్లాలో రైతులనుండి అధికారులు రెండుసార్లు ధాన్యము లెవీ వసూలు చేస్తున్నట్లు పేర్కొంటూ ఈ పద్ధతికి సత్వరము స్వస్తిచెప్పించాలని మెదకుజిల్లా మిల్లర్ల సంఘము అధ్యక్షుడు శ్రీ బన్యామాణియం రాష్ట్రాహారమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

మొదట గ్రామస్థాయిలో రైతుల నుండి ధాన్యం లెవీ గైకొనబడుతున్నది. కొంత అవసరాలకు రైతులు ధాన్యం మిల్లుకు తెచ్చినప్పుడు మళ్ళీ లియ్యం లెవీ తీసుకుంటున్నట్లు ఆ మెమోరాండంలో తెలుపబడింది.

రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షత

శ్రీ జి. చంద్రశేఖరం ఎన్నికకు హైకోర్టు ఆమోదం

హైదరాబాదు, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ జి. చంద్రశేఖరం ఎన్నికను ఆమోదిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. శ్రీచంద్రశేఖరం యూనియన్ అధ్యక్షపదవిని స్వీకరించారు.

ఆయన గౌరవార్థం నేటి మధ్యాహ్నం విందుజరిగింది. ఈవిందుకు శ్రీ మాధవరావు అన్నారి, యూనియన్ కార్యదర్శి శ్రీ పి. యస్. గురువారెడ్డి హాజరయినారు.

ఇటీవల యూనియన్ ఎన్నికల సందర్భంగా ఉద్రిక్త స్థితివర్తడడం, పోలీసులు కూడా తోడ్పడకలిగించుతో వలసిరావడం పాఠకులెరిగినదే.

పాట్నా అగ్ని ప్రమాదంలో నల్గురు పసిపిల్లలమృతి

పాట్నా, మార్చి 20

నేటి ఉదయం మధ్య పాట్నాలోని ఒక పాలవాడిలో అగ్నిప్రమాదం సంభవించి నలుగురు పసిపిల్లలు చనిపోయారు. మరో ముగ్గురు గాయపడ్డారు. పాలవాడిలో ఒకగడ్డివాము నిప్పంటుకొన్న పరిస్థితుల్లో ఈ ప్రమాదము జరిగింది. ఫయిరింజనులు వచ్చి రెండు గంటలు శ్రమపడి మంటలార్పాయి.

అత్యవసర పరిస్థితి రద్దుకు ఆలోచన

రాష్ట్రపతి తెలిపినట్లు శ్రీ జ్యోతిబాసు వెల్లడి

కలకత్తా, మార్చి 20

దేశంలో అత్యవసర పరిస్థితిని రద్దు పరిచే విషయమై కేంద్రం గట్టిగా పరిశీలిస్తున్నట్లు తనకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తెలియజేశారని పశ్చిమ బెంగాల్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఇక్కడ వెల్లడించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆహారపరిస్థితిని గురించి, ఆందోళనలనుతగ్గించడానికి తీసుకోవలసిన చర్యల్ని గురించి శ్రీ జ్యోతిబాసు ఢిల్లీలో రాష్ట్రపతిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి; హోం మంత్రి శ్రీ నందాలనుకలిసి రెండు దినాలు చర్చించి నేడు తిరిగి వచ్చారు పరిస్థితి తీవ్రతను సడలించడానికి కేంద్రం కొంత శ్రద్ధతీసుకుంటుందని తాను భావిస్తున్నానని శ్రీ జ్యోతిబాసు విలేకరులతో అన్నారు.

పశ్చిమ బెంగాలు శాసనసభలో ప్రతిపక్ష నాయకులూ, అతి పెద్ద కమ్యూనిస్టు అయిన శ్రీ జ్యోతిబాసు రాష్ట్రపరిస్థితులపై భారతప్రధానితో నిన్న ఢిల్లీలోచర్చించారు.

వీరు తరువాత హోం మంత్రి శ్రీ నందానూ, రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నారు.

శ్రీ జ్యోతిబాసుకెంట శ్రీభూపేష్ గుప్తాకూడా వున్నారు.

సముద్ర తరంగాలనుండి యువకుని కాపాడిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి కుమారుడు

బొంబాయి, మార్చి 20

ఉత్తర బొంబాయిలోని జాహు బీచ్‌లో సముద్రమందు మునిగిపోతున్న ఒకయువకుని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కుమారుడు శ్రీఅవినాశ్ (15) కాపాడాడు.

శ్రీ అవినాశ్ తన మేనమామ మేజర్ ఎ. ఎస్. ఘాటేతో కలిసి సముద్రస్నానానికి వెళ్ళాడు. ప్రమాదస్థలం అతి జాగ్రత్తగా ఉన్నచోట ఒక యువకుడు సముద్రంలో పడి కొట్టుకోవడం చూశాడు. అతని వెంటఉన్న ఇద్దరూ ఏమీ సహాయం చేయలేకపోయారు. అప్పుడు శ్రీ అవినాశ్ వెంటనే సముద్రంలోకి దూకి ఆ యువకుని ఒడ్డుకితెచ్చి సంరక్షించాడు.

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి సంసిద్ధత

భారత కృషిక సమాజ్ రాష్ట్రశాఖ వార్షిక సమావేశంలో ప్రకటన

కేంద్రనిర్లక్ష్యంపట్ల శ్రీత్రివేదీ విమర్శ

హైదరాబాదు, మార్చి 20

రెండు సంవత్సరాలపాటు రాష్ట్రంలో విలేజ్ లెవెల్ వర్కర్ నుండి జిల్లా కలెక్టరు స్థాయివరకూ యావత్తు పరిపాలనా యంత్రాంగాన్ని వ్యవసాయోన్ముఖంగా మార్చదలిచినట్లు నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. వ్యవసాయంపట్ల ప్రభుత్వానికి చిన్నచూపులేదనీ రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయదలచినప్పటికీ వ్యవసాయాన్ని వెనుక నెట్టవసరంలేదనీ ఏవోకొన్ని ఇంజనీరింగు పరిశ్రమలు మినహా మిగిలిన పరిశ్రమలన్నీ వ్యవసాయ ప్రాతిపదికగలవేనని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఈవేళ గాంధీ భవన్‌లో భారత కృషిక సమాజ్ రాష్ట్రశాఖ వార్షిక సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

సమస్యలన్నింటినీ తెచ్చి ప్రభుత్వం వెతికినపదవేసి పరిష్కారంకోసం ఎదురుచూడడంకన్న భారత కృషికసమాజ్ వంటి సంస్థలు లయోజన్ సంస్థలుగా వ్యవహరించి క్రమబద్ధంగా సమస్యలను ఎదుర్కోడం అవసరమని అందుకు పరిపాలనా యంత్రాంగం తోడ్పడులభించేందుకు తాను సర్వవిధాలా కృషి చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు. రైతులగిట్టుబాటుధర చెల్లించదని దేశఅధికోత్పత్తి సాధ్యంకాదని కేంద్రం గ్రహించిందని ముఖ్యమంత్రుల సమావేశములో ఒకటి రెండు రాష్ట్రాలు ధరలు పెంచడానికి ఇష్టపడకున్నా కేంద్రము ఒత్తిడితెచ్చిందనీ ముఖ్యమంత్రి ప్రస్తావించారు. కేంద్రం ఫెర్టిలైజర్ సబ్సిడీ పరిస్థితిని కొంత అభివృద్ధి పరచగలిగినా పూర్తిఅవసరాలు తీరనప్పటికీ ఈ సంవత్సరాంతానికి కోరమాండల్ సంస్థ ఎరువుల ఉత్పత్తి ప్రారంభిస్తే సమస్య తీరవచ్చునని అయన అన్నారు

1965-66లో గ్రామాలకు కేవలం వ్యవసాయనిమిత్తమే విద్యుచ్ఛక్తి ఇవ్వబడిందనీ మరో 900 గ్రామాలకు కూడా వ్యవసాయం నిమిత్తమే విద్యుచ్ఛక్తి ఇవ్వనున్నామనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

రాష్ట్రానికి కేంద్రం సహాయ పడడములో కొంత ఔదార్యం చూపితే ఆహార కొరతను తుడిచి పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ వంతగానో తోడ్పడగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

కేంద్రం నిర్లక్ష్యం

పి-సి-సి- అధ్యక్షుడు శ్రీతిమ్మారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా అభివర్ణించడానికి కేంద్రం విముఖ చెందడం లేదు గాని భూగర్భజలసంపత్తిని వినియోగించుకోడానికి ఆమమ్రగా రాష్ట్రానికిసహాయం మాత్రం చేయడం లేదన్నారు. కోస్తాప్రాంతాలలో 20 అడుగుల లోతునే నీళ్లు లభిస్తాయన్నారు ప్రతిపాదెక్టుకు నీటి పంపిణీ సలహా సంఘం ఏర్పాటు, సీజన్ వారీగా ధరల నిర్ణయం, బావులద్వారా వ్యవసాయానికే విద్యుచ్ఛక్తి సప్లయి' విద్యుచ్ఛక్తికై వైవేలితో సంప్రదింపులు అవసరమని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

శాస్త్రీయంగా వ్యవసాయాభివృద్ధి శాస్త్రీయపద్ధతులవలంబించి ఎకరా ఫలసాయాన్ని అధికంచేయకోనిదే రైతుకు వ్యవసాయంవల్ల లాభంఉండే పరిస్థితులు లేవని రాష్ట్రాహార మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్నారు. క్వింటల్ ధర రూపాయో రెండు రూపాయలో పెంచితే ఫలితం లేదు; ఎకరా ఫలసాయం 20-30 బస్తాలు పెరిగేట్టు చూస్తేనే రైతుకు లాభమన్నారు. ధరలు నిర్ణయించే సమయంలో రైతులకు నష్టం కలుగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

అతివాదకమ్యూనిస్టుల వైఖరిలో మార్పు

వారు మితవాదులకు చేరువవుతున్నట్లు శ్రీ చంద్ర రాజేశ్వరరావు వెల్లడి

హైదరాబాదు, మార్చి 20

కాశ్మీర్ సమస్య, పాక్ దురాక్రమణ, ఇండో-పాక్ సంబంధాలవెనుక చైనా ఆధ్యక్షహస్తం, భారతదేశానికి చైనా అల్టిమేటంవంటి జాతీయ సమస్యలవల్ల భారతఅతివాద కమ్యూనిస్టుల వైఖరిలో మార్పుగోచరిస్తున్నదనీ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ సుర్జిత్‌సింగ్, శ్రీ వి. రామ్మూర్తి మున్నగువారు ఇప్పుడు మితవాద కమ్యూనిస్టులకు చేరువవుతున్నారని నేడు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు ఇక్కడ విలేకరుల గోష్ఠిలో తెలిపారు. ఈ పరిస్థితులలో కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ విడుదలచేస్తే జాతీయ సమస్యలపై ఒక సమగ్ర నిర్ణయాలకు రావడానికి వారికి అవకాశం ఇవ్వబడుతుందని అయన అన్నారు.

అయితే మౌలికమైన విభేదాలు ఉన్నందున అతివాదమితవాద కమ్యూనిస్టులు ఇప్పుడు సంలీనమయ్యే అవకాశము కనిపించడంలేదని కూడా శ్రీ చంద్ర రాజేశ్వరరావు భావించారు. ఆహార సమస్యపట్ల అతివాద మితవాద వర్గాలకెమీ భేదాభిప్రాయము లేదనీ రక్షణ వ్యవహారాలలో మాత్రం భిన్నాభిప్రాయాలున్నాయనీ అయన వివరించారు.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు విరుద్ధంగా తలెత్తుతున్న ఆందోళనలు, ఉద్యమాలపట్ల శ్రీ రాజేశ్వరరావు హర్షం వ్యక్తంచేశారు. కొన్నిరాష్ట్రాలలో దీర్ఘకాల ప్రతిపక్షాల ఐక్య ఘటనలకు కమ్యూనిస్టు పార్టీ కృషి మూలహేతువన్నారు. ఈ ప్రజాఉద్యమాల ఫలితాలు వచ్చే ఎన్నికలలో విశదం కావాలన్నారు.

కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు ఏర్పడిన తరాత మితవాదపార్టీ బలం పెరిగిందనీ ఇప్పుడు దేశములో మితవాద కమ్యూనిస్టుల సత్తా త్వరలోఖ్యలఖవరకూఉందనీ శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు కేంద్రంలోనురాష్ట్రాలలోను అధికారపక్షము పట్ల ప్రజలకు తగ్గించడమే కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల విధానమని అయన వివరించారు.

శ్రీ రాజేశ్వరరావు రేపటి నుండి నెలాఖరువరకు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో పర్యటిస్తారు.

ఏప్రిల్ రెండో వారంలో మాస్కోలో జరిగే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహాసభలకు భారతప్రతినిధివర్గంలో సభ్యులుగా శ్రీయుతులు ఎస్. ఎ. డాంగే, జోగిందర్ శర్మ, పి.కె. కృష్ణన్, అవతార్ సింగ్ మల్హోత్ర, రాజేశ్వరరావు, భూపేశ్ గుప్తా, భవానీసేన్, అచ్యుతమీనన్, డా॥ జెడ్ ఏ. అహ్మద్ నిర్ణయమైనట్లు శ్రీ రాజేశ్వరరావు నేడు తెలిపారు. మాస్కోలో జరిగే కమ్యూనిస్టు పార్టీ మహాసభలకు మాత్రం శ్రీయుతులు డాంగే, తర్కున్డే సత్యనారాయణ, కాళీశంకరశుక్లా, ఇంద్రజిత్ పి గుప్తా, పి. టి. పున్నూస్ హాజరవుతారట.

ఆహారపంటలకుమారు ఇతర పంటలు

అవాంఛనీయమని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 20

కొంతకాలం విదేశ ప్రదేశాలు సూచించినట్లుగా ఆహార పంటలకు బదులు ఇతర పంటలను పండించడంవల్ల మన ఆహార సమస్య పరిష్కారముకాదనీ పంటల వైవిధ్యతలను మారుస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులలో రసాయనిక ఎరువులనూ, మేలురకం విత్తనాలనూ ఉపయోగిస్తూ వ్యవసాయం కొనసాగించడమే సరైన మార్గమని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం స్థానిక పంచదార పరిశోధనా సంస్థ వజ్రోత్సవ సభలను నిన్న ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు, అన్ని రంగాలలోను ముఖ్యంగా వ్యవసాయ రంగంలో పాత పద్ధతులకు స్వస్తిచెప్పి సైన్సుతో పరిశోధనావళిలోనూ ఆచరణలోపెట్టి పంట రాబడిని పెంపొందిస్తే విదేశాలనుంచి ఆహారాన్ని దిగుమతిచేయకుండే పరిస్థితి తొలగిపోతుందని ఆయన అన్నారు. దేశజనాభా పెరుగుతున్న ఫలితంగా ఎదురైన సవాలును ఎదుర్కొనానికి ఇదొక్కటే మార్గమని కూడా ఆయన చెప్పారు.

వీక్షత్పత్తిశాస్త్రంలో శాస్త్రవేత్తలు సాధించిన అద్భుత ఫలితాలను వర్ణిస్తూ హెక్టరుకు బదినిచ్చే మేలురకం విత్తనాలను వినియోగించినంత పండించడానికి అవసరమైన విజ్ఞానం, నైపుణ్యము ఈనాడు మనకు పుష్కలంగా వున్నాయని ఆహార రంగంలో ఎదురైన సవాలును ధైర్య సాహసాలతో ఎదుర్కొనడానికి ఇవి మనకు సహాయపడతాయని కేంద్ర ఆహార మంత్రి చెప్పారు. ఈనాడు దేశంలోని వివిధ ప్రాంతాలలో యువ శాస్త్రవేత్తలు పరస్పర సమన్వయంతో కొనసాగిస్తున్న సమగ్రమైన పరిశోధనలయొక్క ఫలితాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ పరిశోధనా రంగములో భారతదేశం అతి త్వరలోనే అగ్రస్థానాన్ని అలంకరించగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. శాస్త్రవేత్తలకు సకల సౌకర్యాలు కలిపించి వారిని ప్రోత్సహించినవసమాజ నిర్మాణకులుగా వారిని గౌరవించాలని శ్రీసుబ్రహ్మణ్యంపిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షోపన్యాసమిస్తూ మేలిరకం విత్తనాలను రూపొందించడంలోనేమి వాటికి కర్ణచకారణలభించేటట్లు చూడడములోనేమి ప్రయోగ వ్యవసాయ శాఖలు ప్రత్యేకపాత్ర వహించవలసి వుందని అన్నారు. రైతులు మనసారా కృషిసాగిస్తేనే ప్రభుత్వం రూపొందించిన అధికాహారోత్పత్తి పథకాలు విజయవంతమవుతాయనీ ఖర్చును గురించిగానీ, లాభాలను గురించిగానీ పట్టించుకోక రైతులకు సరవమైన ధరలకు మేలిరకం విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేయాలని శ్రీ సుబ్బారెడ్డి సూచించారు. కేంద్రము తగినంత మొత్తం రసాయనిక ఎరువులను అందజేసినట్లయితే ఆంధ్రప్రదేశ్ యావద్భారతదేశానికి వలసినంత ఆహార ధాన్యాలను సరఫరా చేయగలదనీ, మిగులుగావున్న బియ్యాన్ని మహారాష్ట్ర, మైసూరు, కేరళవంటిపొరుగు రాష్ట్రాలకు పంపడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధపడిందని అయన అన్నారు.

సికింద్రాబాదు కళాశాల ప్రిన్సిపాలు మరణం

హైదరాబాద్, మార్చి 20

సికింద్రాబాదు కళాశాల ప్రిన్సిపాలు ఇంతియాజ్ హుస్సేన్ ఖాన్ హృదయ చలనమాగి 18వ తేదీ రాత్రి చనిపోయారు. వీరి వయస్సు 57 సంవత్సరాలు.

వీరికి గత 23 సంవత్సరాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయముతో సంబంధము ఉన్నది. వీరు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్‌కు బంధువు.

శ్రీమవీర్ జాతీయ బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 20

ఈ నెల 29వ తేదీన ఇక్కడ జరిగే ప్రత్యేకసమావేశంలో కేంద్ర కార్మిక ఉపాధికల్పన, పునరావాస కల్పనశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ శ్రమవీర్ జాతీయ బహుమతులనూ, ఇతరబహుమతులనూ ప్రదానం చేస్తారు.

ఈ సంవత్సరం 27 గురికి శ్రమవీర్ జాతీయబహుమతులు ఇస్తున్నారు. శ్రద్ధతావర్తాట్లు చేసినందుకు ముప్పయి జాతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

కోహిమాలో ప్రదర్శనలకు అజ్ఞాత నాగాల ప్రయత్నాలు

ఇదివారి ఎత్తుగడలలో వస్తున్న మార్పునకు సూచనగా అభిజ్ఞవర్గాల భావన

షిల్లాంగ్, మార్చి 20

అజ్ఞాతనాగాలు తమ కార్యకలాపాలను నాగభూమి రాజధాని కోహిమాకు విస్తరించటానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలందుతున్నాయి.

ఇంతవరకూ రాష్ట్రంలోని దూరప్రాంతాలలోనే వీరు తమ కార్యకలాపాలను సాగించేవారు, కోహిమా నగరంలో ప్రవేశించటానికి వీరు ఇంతకుముందెన్నడూ ప్రయత్నించలేదు. శాంతిభద్రతల నెలకొల్పుటకు నియమించిన సాయుధబలాల రిజర్వులు కోహిమాలోనే వున్నాయి.

మార్చి 22వ తేదీన సంతంత్రనాగా భూమి రిపబ్లిక్ దినోత్సవాలు కోహిమాలో జరుపాలని వీరు ప్రయత్నిస్తున్నట్లు తెలియవస్తున్నది. రహస్యంగా అజ్ఞాతనాగాలు కోహిమా ప్రాంతాలలో స్థావరాలు ఏర్పరచుకున్నట్లుకూడా తెలియవచ్చింది.

ఈ ప్రయత్నాన్ని గ్రహించిన మైఖేల్ స్కాట్ కోహిమాలో రిపబ్లిక్ దినోత్సవాలు జరుపవద్దని అజ్ఞాతనాగాలను కోరినట్లు, వారిందుకు అంగీకరించినట్లు తెలియవస్తున్నది.

ఈ పరిస్థితులను పరిశీలిస్తున్న గవర్నరు శ్రీ విష్ణుసహాయ్ ముఖ్యమంత్రి శ్రీ పీలూ అవో కలుసుకున్నారు.

కోహిమా ప్రాంతంనుండి మూడు రోజుల లోపల తరలి పోకపోయిన పౌర చర్యలు తీసికొనవలసి వస్తుందని ప్రభుత్వం హెచ్చరించింది.

ప్రస్తుతం నాగాలాండులో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది. నూతన పరిజూనూలు అజ్ఞాత నాగాల ఎత్తుగడలలో మార్పును సూచిస్తున్నాయని భావించబడుతున్నది.

నాగాలాండు శాంతి సంఘము, బాప్టిస్టు నాయకులూ ఈ అశాంతర పరిస్థితిని తొలగించుటకు కృషి చేస్తున్నారు. కోహిమాలో రిపబ్లిక్ ఉత్సవాలు జరుపుమని ప్రశాంతంగా నగరాన్ని విడిచిపోవటానికి అంగీకరించుమని అజ్ఞాతనాగాలను ఒప్పించుటకు కూడా కృషి జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.

పంజాబీ, హర్యానా రాష్ట్రాల సమైక్యతకు ప్రతిపాదనలు

శ్రీనందాతో పంజాబునాయకుల మంతనాలు: ప్రాయోపవేశాల విరమణకైహోం మంత్రివిజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 20

పంజాబీ, హర్యానా రాష్ట్రాల మధ్యసమైక్యత కొనసాగే విధంగా పంజాబ్ పునర్వ్యవస్థీకరణ జరగాలని పంజాబ్ పరిరక్షణ సమితి, జనసంఘం, ఆర్యసమాజ్ నాయకులు హోం మంత్రి శ్రీ నందాను కలిసి రెండో రోజు జరిపిన చర్చల్లో ప్రతిపాదించారని తెలుస్తున్నది. అయితే ఈ ప్రతిపాదనలపై ప్రభుత్వం తక్షణమే ఎట్టి నిర్ణయాలూ గయికొనజాలదనీ మూడు నాలుగు దినాలలో ఈ ప్రతిపాదనల పరిశీలన జరుగుతుందనీ ఈలోగాపంజాబ్ రాష్ట్ర పరిస్థితులన్నీ తెలుసుకోడానికి పర్యటిస్తున్న మంత్రివర్గ కార్యదర్శి శ్రీధర్మవీర తిరిగివచ్చి ప్రభుత్వానికి నివేదిస్తారనీ కూడా అనుకుంటున్నారు.

ప్రస్తుతం అతి ప్రధాన విషయము ప్రాయోపవేశాలు కావిస్తున్న శ్రీ యజ్ఞదత్త శర్మ, స్వామి సత్యానందలు తమ దీక్షలు విరమించడమని పేర్కొంటూ శ్రీ నందా మరోసారి వారికి విజ్ఞప్తి చేశారు.

నేడు జరిగిన మూడు గంటల చర్చలలో పంజాబీసూబా మంత్రివర్గ సంఘ సభ్యులు శ్రీ జి. ఎస్. పాతక్, శ్రీ ఎస్. సంజీవరెడ్డికూడా పాల్గొన్నారు.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీరామ కిషన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కలుసుకుని పంజాబు పరిస్థితి పై చర్చలు జరిపారు, ఈసమావేశం అరగంట పాటు జరిగింది.

పంజాబీ సుబాపై వివిధ వర్గాలతో తాము జరిపిన సంప్రదింపులను వివరించారు.

పంజాబ్ విభజనను వ్యతిరేకిస్తున్న కాంగ్రెసు వాదులు, జనసంఘ ప్రతినిధులు - పంజాబ్ నగరాల్లో జరిగిన పోలీసు అకృత్యాలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండుచేశారు.

నిరాహారదీక్షలు

నేటిచర్చలలో పంజాబీ; హర్యానా రాష్ట్రాల మధ్య సమైక్యతకయి యీ దిగువ ప్రతిపాదనలు హోంమంత్రికి పంజాబ్ నాయకులు అందజేసినట్లు తెలుస్తున్నది:

(1) రెండు రాష్ట్రాలకూ చండీగఢ్ రాజధాని, (2) రెండు రాష్ట్రాలకు ఒకే గవర్నరు, ఒకే హైకోర్టు ఒకే పబ్లిక్ సర్వీసు కమీషన్, (3) రెండు రాష్ట్రాలకు ఒకే జరిగేషన్ విద్యుచ్ఛక్తి బోర్డులు, (4) పంజాబీ భాషకు దేవనాగరి, గురుముఖి లిపులపట్ల సమానస్థాయి కల్పన, (5) పంజాబ్ విభజనకు 1961 జనాభాలెక్కలు ప్రాతిపదిక (లేదా) రిఫరెండమ్ నిర్బంధంనుండి విడుదలలు

నేడు మాజీ పంజాబ్ మంత్రి శ్రీ యాస్ వీరేంద్ర (పంజాబ్-ఎన్), జగన్ నారాయణ్ (పంజాబ్), బలరాంజీ దాస్‌టాండన్ (పంజాబ్-ఎన్), కెప్టెన్ కేశవ చంద్ర, కిషన్‌లాల్, డా॥ బలదేవ్‌ప్రకాశ్ (పంజాబ్ శాసనసభ జనసంఘ నాయకుడు), రాంలాల్ పాల్వాలా, ఓంప్రకాశ్ త్యాగి, సోమనాథ్ మార్కండేయ రణబీర్ (డైలీ మిలాప్ చీఫ్ ఎడిటర్) లు ఈ చర్చల్లో పాల్గొన్నారు. హోం మంత్రి శ్రీ నందా జోక్యంతో గత రాత్రే వీరిలో నల్గురు నిర్బంధంనుండి విడుదల చేయబడ్డారు.

పంజాబ్ నగరాల్లో క్రమంగా పరిస్థితి సాధారణస్థాయికి వస్తున్నది. కాలాచోట్ల మామూలుగా దుకాణాలు తెరిచారు. నేడు మీరట్ నగరంలోమాత్రం హర్తాల్ జరిగింది.

ఆచార్య వినోబా విజ్ఞప్తి

పంజాబ్‌లో ప్రస్తుతా దోషనకు స్వస్తిచెప్పి హింసకులు, నిక్కులమధ్య సౌభ్రాతృత్వాన్ని కాపాడాల్సిందిగా సర్వోదయ నాయకులు శ్రీ వినోబాభావే నేడొక విజ్ఞప్తి చేశారు. పంజాబ్‌సూబా ఏర్పాటువల్ల ఎవరికీ ఎట్టినష్టమూ కలుగబోదనీ తన శేషజీవితం సందేశం తోటిదాకా పంజాబ్ విభజనను వ్యతిరేకించే జాతీయనీ ఆచార్య భావే అన్నారు. పంజాబీ సుబా నిర్మాణానికి అంగీకరించకపోతే భాషాప్రయుక్త రాష్ట్రసిద్ధాంతానికి అర్థం ఉండదని అయన అన్నారు.

లేఖావళి

మార్కెట్‌పల్లి భువనగిరి బస్సు డిపోల దుస్థితి

అయ్యా!

ఒక బస్సు కథ మూడు ఎడ్లతో నిండి మాగుంటి వేలకొద్దాలకు కాలేదు నిండ కోరము. కాటిపెట్టుకుండ నిండిపోయే తలపైన కాటి కాయ వడి పాపమెక్కలు గా వే తగలాడ్డాయి. మార్కెట్‌పల్లి ఆర్ టి సి బస్సుడిపోతుపనగిరి, నల్లగొండ, అక్కడుండులు పైకి మేడిగాండ్రలాగ కనబడే ఉద్యోగులతో పనగానే బస్సు పోయాయాలు కలిగించకపోగా నిండిన కాదలకు గండి చేసువారు. అన్నలు పరమైన వేళకు కదుపబడుటకు లేదు. పనగానే కూలి ఎన్నిమార్లుండులకు తోడవుచున్నా ఆర్. టి సి. అధికారులు తీసుకుంటే నటగా కూడా కాదించకపోవడము తో నియమం.

మార్కెట్‌పల్లి ఆర్. టి సి అవగాహనలో పేరుకు మాత్రము మగుడ్డాడ ఉంది. దాని ఇంతవరకు పాలకుల్లగ్గ చేయించిన పాపాన పోలేదు అందుకే అడొడ్డి ముగ్గెత్తి మక్కువరంగాలు బ్రదలయోటట్టు దురాశన బస్సులు దేరింది. ప్రయాణీకు మరుగుద్దాడిలో నిలిచి వెళ్లాలంటే చీలు కాకుండా ఉంది అదుగ్గాపనవలన ఆర్. టి సి అవగాహనలో ప్రయాణీకులు నిలకడలేకుండా ఉన్నారు. కలలా వ్యాదులున్నట్టి కొంత మందికి వృత్తు వాతవరణేవేనాని పైనించి అధికారులు, ఆదేశాలు వంచి తేవేనాని స్థానికాధికారులు పాటిక్కుగ్గ విషయములో పట్టించుకోకేమో? ఈ లాంటి అధికార్లు ఎక్కడ పనిహోదాలో ఉన్న అరిపోగలి ఇంకే కా వచ్చు ప్రయాణీకుల పెద్దలలో ఇంకెన్నిరి బోర్డు తగిలించారు. అక్కడ ఉన్న ఉద్యోగులను బస్సులవేళ్ళకు అదిగాకే పనిమ్మ ఎప్పుడు బయలు దేరుతుందో బాగలకే తెలిగాదు ప్రయాణీకులకు ఇటువంటి ఎన్నో ఇబ్బందులను కలిగిస్తున్నాయి, అన్నిటికన్న ముఖ్యముగా బస్సుడిపోలో నల్లగొండ, భువనగిరి బస్సుస్టాండులలో గుస్కేడు మంచి నీళ్ళుకూడా లభ్యము కావడములేదు మండుటెండలలో స్త్రీలు ముఖ్యంగా పసిపాపలు, కాగడానికి వీరులలించక పోటాళ్ళకు పరుగెత్తడము తులోపు బస్సులు కదలడము జరుగుతుంది. ముఖ్యముగా మార్కెట్‌పల్లి బస్సు డిపోలో హోటల్ ఉండి యున్నది ఈ సమస్యలన్ని స్థానికాధికార్లు చక్కదిద్దవలసిన అవసరము ఉంది. కానివారు ఏమి పట్టించుకోవటంలేదు ఆ డిపోలో ఉండే ఉన్నతాధికార్లు, గ్రామా ప్రతినిధులు వస్తారు వెళ్లుతారు ఎందుకువస్తారో తెలియదు. కనీసము ప్రయాణీకులు ఎదుర్కొంటున్న ఈసమస్యల పరిష్కారానికి మార్గాలు లేవా? ఇలా మగ్గిపోవలసిందేనా? మార్కెటువల్లి డిపోలో సుమారు 50కైగా బస్సులు ఉన్నాయి. పూర్తి కండీషనులో ఉన్న బస్సులు బహు స్వల్పం పాత బస్సులకు స్పేర్‌పార్టులేసి బయటకు పంపుతున్నారు, అని మార్గమధ్యములో ఆగిపోయి ప్రయాణీకుల కాలము వృధా చేయుచు డ్రైవర్, కండక్టర్లకాదలు తగవడంతూనే తెలియాలి. ఇట్టి విషయాలు ప్రయాణీకులుఎన్ని యోసార్లు తెలుపుకొన్నారు. సమాధానాలు లేవట అంగట్ల బెల్లానికి, గుల్లోనైవేద్యము అన్నట్లుగా తయారైంది బస్సుడిపో ఈసమస్యల పరిష్కారమార్గములేదా? వదర్శనలు అవసరమా? లగేజి విషయములో లైసెన్సు కూలీల విషయం పెద్ద ప్రమాదముగా ఉంది. వారు పిల్లాడిమాట వినరు ప్రయాణీకులను లక్షపెట్టవలసిన అవసరం వారికి లేదనుకుంటాను. బస్సు ఎక్కేవద్దకూడా వద్దని పేర్పాటు చేయని కారణముగా కొట్లాటలు, తోసుకోటము జలమున్నవారు ఎక్కుటము పెనుగులాటలో విపరీతముగా జేబు దొంగలున్నారు జరుగుచున్నాయి. బస్సులు బయటికి వెళ్లే రోడ్ గోతులతో, గుంటలతో నిండి యున్నది. భువనగిరి బస్సుస్టాండ్ ఉండి యున్నది కాని అచ్చట బస్సులను అవకరోడుపైన ఆపటమువలన ప్రయాణీకులకు రోడ్డుకు ఇరువైపుల దుకాణము లు ఉండి ఉన్నాయి. ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. నల్లగొండ బస్సుస్టాండ్ వామమార్గానికి కట్టడం జరిగింది. కాని బాగుగా ఉపయోగంలో తీసుకోక పోవడము అధికార్ల నిర్లక్ష్యముగా ఉండి యున్నదని అనుటములో సందేహములేదు. జిల్లా కేంద్రముకాబట్టి ప్రతిరోజు వందలాది ప్రజలు తమ పనులు ఎల్లదీసుకోవటానికి వచ్చి పోతారు. అట్టి ప్రయాణీకులకు ఆర్ టి. సి. వారు ఏలాంటి సౌకర్యాలు కూడా లభించని స్థితిలో నిర్వహించబడుతున్నారు. సమర్థులైన అధికార్లను ఈబస్సు డిపోలో నియమిస్తే తప్ప సమస్యలు పరిష్కారము కావని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

ఇట్లు
శ్రీ పావయ్య
గోలకొండ పత్రిక విలేఖరి
భువనగిరి

దేవరకొండ బస్సుడిపోవద్ద ప్రయాణీకులు అనుభవిస్తున్న అగచాట్లు

అయ్యా!

నల్లగొండ జిల్లా దేవరకొండ ఆర్ టి సి బస్సులు వేగు గాంచినవి. 2, 3 వర్షాలుగా దూరములోనే బస్సువస్తుందనగా బస్సుతప్పుడు విని దేవరకొండ డిపో బస్సు అని గుర్తించటం జాలా తేలిక.

కార్పొరేషన్‌వారు ఫేల్ అయిన బస్సులు అవస్థంగా వెళ్ళుటకు పరీక్ష పెట్టగలిగితే ప్రజలవారు. యీ దేవరకొండ డిపోకే ఇవ్వవలని వుంటుంది. అనేక సందర్భాలలో యిక్కడి ప్రజా సేవా సంస్థలు పార్టీ లు డిపోకువచ్చి సదుద్దేశాలతో పనిచేయటం ప్రయత్నించటం కార్యకర్తుల ద్వారా తెలుపుకొని నిరసిపోయాము కాని యింతవరకు ఎలాంటి మార్పులేదు.

పాత బస్సులను బూట్ పాలిష్ చేయటంవల్ల కొన్ని బస్సులు దేవరకొండ ప్రజలు మర్చిపోయారు.

పరియన్నాది అవసరమున్న ఈ డిపోలో నాణ్యతలేని నడిచే బస్సులు అరు మాత్రమే మిగతా 12 బస్సులు పనిమంగా డిపోకు చేరుతవన్న ఆశ లేదు. చాదాపు 2 లక్షల మైళ్ళు రన్నింగ్ చేసిన బండ్లు 10, 15 వరకు వుంటాయి గూల్సు సరాసరి లక్షమైళ్ళు నడపినతో వాటిని వర్క్ షాపుకు పంపవలని వుంటుంది. కాని ఆలాంటి బస్సులు అన్ని ఈ డిపోలోనే వున్నవి వ్రగిర్యానకు పురయోగపడగలవు.

లైన్ మంది బస్సులాగడంతోనే మెకానిక్ స్టాఫ్ చక్కచేసి రెండవ లైన్‌కు ఇవ్వవలని వుంటుంది.

ఈ బస్సు 2, 3 మైళ్ళు వెళ్ళడంతోనే ఆగిపోయి ప్రయాణీకులు ఆశలు, నీటికి ఆశలు వదులుకొని గంటల తరబడి కూర్చొని రెండవ బస్సుకు వెళ్ళాలి. 2, 3 మైళ్ళు వెళ్ళవలసిన ప్రయాణీకులు టికెట్ పైసలు వదులుకొని డైవరు, కండక్టరును సర్దుకుని కిట్టుకుంటూ శాలినడక ప్రయాణము పాగిస్తున్నవారు అనేకము.

ఓవర్ రన్నింగ్ చేసిన బస్సులు కావడంవల్ల స్పీరింగ్‌లు డెబ్బతిని డైవర్లు తమ శక్తినంత భారపోని బస్సులు నడిపించాలి. క్లీనర్లు. గేర్లు పట్టుకోవాలి. నీరు పోయటకు మనిషి వెంట వుండాలి. ఆగినచోట నెట్టటం ప్రయాణీకుల వంతు. ఇన్ని అవస్థలు పడుతూ ఇంకెన్నాళ్ళు నడుపాలి ఈ డిపో యింత రభస జరుగుతున్న డిపో మేనేజర్ వైపు జరుగు ఏమి పట్టినట్టు కన బడటం లేదు. మరియు మహబూబునగరు హైదరాబాదు మరియు నల్లగొండ లైనులలో ఒక్కొక్క బస్సులను రద్దు చేశారు.

ప్రతిరోజు వందలమంది ప్రయాణీకులు బస్సు డిపో చుండా ఇసకవేసే రాకుండా వుంటారు లైనులమీద ప్రతిపైపవద్ద ఎందరో ప్రయాణీకులు బస్సులలో స్థలము చిక్కకలారిలోనో కాలినడకనో ప్రయాణము పాగించవలసిందే.

వెలవరి ఆదాయం 80 వేలకు పడిపోతే స్థితిలో తగ్గదు. కొన్ని సందర్భాలలో 1 లక్షకు పైబడుకు ఆదాయం వుంటుంది. కార్పొరేషన్‌కు యింత ఆదాయం వస్తున్నప్పటికి ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులు తొలగించటంలో ఏమాత్రం కృషి జరగటంలేదు. వావున యికనైన ప్రభుత్వం కార్పొరేషన్ అధికార్లు శ్రద్ధతీసుకొని దేవరకొండ డిపో అభ్యున్న పరిస్థితిని విచారించి తక్షణమే కనీసం పదికొత్త బస్సులను విడుదల చెయ్యాలి.

ఆజంపురా హైస్కూల్ పిప్పు మార్చునకు విజ్ఞప్తి

అయ్యా!

ఈ సంవత్సరము ఎండలు చాల ఎక్కువగా యున్నవి. ఆజంపురా హైస్కూలు నందు (1) రెండు పిప్పులు నడపుచున్నారు. హైస్కూలు తరగతులకు ప్రొద్దున గం. 8-30 నుండి 12-50వరకు, మాధ్యమిక తరగతులకు గం. 1 నుండి 5-30 వరకు చిన్నచిన్న పిల్లలు చాల దూరప్రదేశములు పైబాబాద్, సరూర్ నగర్, చెంచల్ గూడ, మూసారం బాగ్ మొదలగు దూర ప్రాంతములనుండి ఎండలో బయలుదేరు వచ్చుట చాల కష్టముగా యున్నది. పిప్పు మార్చుమని ప్రధాన ఉపాధ్యాయులనిబాలురు అడుగగా మార్చుటకు అవకాశము లేదని చెప్పివారు ఈరోజుల్లో ఎక్కడచూచినను మకూచి, పైఫాయిడ్ మొదలగు వ్యాధులు ప్రబలి యున్నవి. చిన్నపిల్లలు ఎండలమ తట్టుకోలేక ఆరోగ్యము పాడగుచున్నది. కావున అధికారులు స్కూలు పని చేయు గంటలు మార్పించి చిన్నపిల్లల పిప్పు ఉదయము ఉండునట్లుగా ఆర్డర్లు జారీ చేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
ఒక విద్యార్థి తండ్రి

నెరోలి మేయరు ఆల్డెర్మెన్ చార్లెస్ టికుము మేయరు శ్రీమతి గ్రేస్ ఓనాయెంగో ఆల్డెర్మెన్ ఎం-కాయగ్వా లాజధాని నగరానికిరాగా ఈనెల 14న శేరంపేట విమానాశ్రయంలో హైద్రాబాదు మేయరు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి స్వాగతం చెప్పారు.

ఖాదీబోర్డు ఖాదీకార్య కర్తల సమావేశం

హైదరాబాదు, మార్చి 20

ఇటీవల 6-3-1966 న కాచిగూడలో జరిగిన ఖాదీబోర్డు ఖాదీ కార్యకర్తల సమావేశములో ఖాదీస్పిన్నింగ్ ఆపరేషన్స్‌కు గల ఆర్థిక సహాయమునొసంగి, ఖాదీబోర్డు చిరస్థాయిగా నుండు యేర్పాట్లు చేయించవలసిన దిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని, యేకగ్రీవముగా కోరుతూ తీర్మానించిరి.

ఈవిషయములో శ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి, ఖాదీ కమిషన్ వారికి విషయములు సవివరముగా విన్నవించుటకును యీ దిగువసభ్యులతో నొక కమిటీని యేకగ్రీవముగా యెన్నుకొనిరి.

శ్రీయుతులు యస్.యస్. హుడా యం. యస్ వి ప్రసాదరావు, వి. హనుమంతరావు బి హెచ్. మేకశేశ్వరరావు, కస్తూరి కృష్ణమూర్తి పి. బి రామానుజాచార్యులు, తేలి రెడ్డి సత్యనారాయణరెడ్డి.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ షాపు వర్కర్స్ సంఘం

హైదరాబాదు మార్చి 20

ఆంధ్రప్రదేశ్ ఖాదీషాపువర్కర్స్ అండ్ టాయర్స్ యూనియన్ శ్రీసత్యనారాయణరావు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు వీరికి అతరాంత శాసన సభ్యులు శ్రీటి. అజయ్య అభ్యర్థనకు సన్మానం చేశారు.

"అసంతృప్తికరమైన ఆకాశవాణి కార్యక్రమాలు"

అయ్యా!

ఈనాడు మన ఆకాశవాణి అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అసంతృప్తికరముగా లేవన్న విషయము అందరికి తెలిసినదే! హైదరాబాదు, విజయవాడ రెండు కేంద్రాలు కూడా ఆంధ్రులకోసం రంజింపచేయలేక పోతున్నందుకు చాలా విచారిస్తున్నాము.

ఉదయము 6 గంటల నుండి రాత్రి 10-30 గంటల వరకు చెప్పి లేనన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటిలో విసోదానికి బదులు విసుగు పుట్టిస్తున్నాడు.

ఈనాడు ఆంధ్ర దేశములో ప్రసారము చేస్తున్న కేంద్రాలు ఏడో ముష్టివాడిపై ఉన్నంత జాలికూడా లేని విషయము చాలా శోచనీయము.

ఇకలోక విశేష మేమంటే! సామాన్యముగా హిందీ రికార్డులు వినిపించని సమయము. రేడియోలో చాలా తక్కువ. వాటికొరకు మనవారు ఆదివారము మధ్యాహ్నము 12-30 గంటలకుతక్కు నిరీక్షించవడము కేవలము వ్యర్థము.

మరాటి తోలుగని కన్నడతోలుగని హిందీ తోలుగని ప్రసారము చేస్తున్న కార్యక్రమాలకు బదులు మధ్యాహ్నము ఒక గంట (కనీసము) తెలుగు ఫిలిం రికార్డులను ప్రవేశపెడితే పాటలు కోరే శ్రోతలెంతో సంతోషించగలరు

ఎంతమంది ఎన్ని విధాల మొత్తుకున్నా అరణ్య రోదనేగాని తగు ఫలిత ఇంతవరకూ కనిపించలేదు. ఇకనంతైనా పై అధికారులున్న శ్రోతలు కోరికల్ని నిర్వర్తించవలసిందిగా కోరుతున్నాము

ఇట్లు
వి. బి. రాజు
గద్వాల

గోలకొండ గ్రంథాలయము

సమగ్ర ఆంధ్ర సాహిత్యం

(తొమ్మిదవ సంపుటం)

ఆరవీటి రాజుల యుగం

రచన: ఆరుద్ర

ప్రచురణ: యం. శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు; మచిలీపట్టణం, నిజాం దాబాదు

మిగిలిన సంపుటాలన్నిటి కంటే ఎక్కువమందికవుల (నూటఆరుగురు విశేషాలు తెలియజేసే సంపుటం ఆరవీటి రాజులయుగం. గుంటూరిని విజయనగర సామ్రాజ్య వైభవజ్యోతిని వర్ణిస్తూ ఆరుద్ర ఇలా అన్నారు అఖండంగా ప్రకాశించిన ఈదీపం ఆరవీటి బుక్కరాజు వంశంవాళ్ళ హయాంలో ఆఖరి వెలుగు వెలిగి ఘనమైంది: ప్రతిసంపుటములోనూ అరవై పేజీలు తక్కువ కాకుండా అక్రమించిన కవులు ఒకరో ఇద్దరో ఉంటూ వచ్చారు, కాని ఈ సంపుటంలో ఒక్కరూలేరు. ఆఖరి వెలుగువెలిగి ఘనం కాలోయే విజయనగర సామ్రాజ్య వైభవజ్యోతి మహాకవులకు ఆశ్రయం ఇవ్వలేక పోయింది. కొడిగట్టిన సామ్రాజ్యజ్యోతి స్నేహముతో వెలగలేని సాహిత్యజ్యోతి మినుకు మినుకే కావ్యాలనే ప్రసాదించింది. ఏ కావ్యమయినా తెలుగులోకి వచ్చి పదికాలాలపాటు జ్ఞానజ్యోతిని వెలిగించాలంటే రాజాశ్రయమే కారణమవుతోందినాటికి నేటికి కూడా రాజుగారి మీదుగేక్తిలోనో భయంతోనో కావ్యానికి వాతావరణాలు తయారయ్యేవి అందుకే సాహిత్య చరిత్రలు కవుల పేరిటకంటె రాజుల పేరిట తయారు కావటమే సమంజసం-

కొడిగట్టే దీపమైనా ఘనమయ్యే ముందు ఘనముగా వెలుగుతుంది ఆ వెలుగులో వెలిసినవే రెండు సంకలన గ్రంథాలు"కావ్యసారవర్ణనం 'సంకలన గ్రంథకర్త పెదపాటి ఇగ్గన ఇరవయి యిద్దరు కవులగురించి కొంతెమైనా తెలుసు కోవటానికి కారణభూతుడయ్యాడు, మరొక సంకలన గ్రంథములో పదిమంది కవులు కనిపిస్తున్నారు. పదిమందికవుల మనికి కారణమయిన గ్రంథకర్త మాత్రం తెలియక పోవటం దురదృష్టం.

భారతీయులు "చరితహీను"లనే అపవ్యాతిరాకుండా కాకతీయుల మన ప్రభావాన్ని గ్రంథస్తంచేసి ప్రథమ చారితక గ్రంథ రచయిత అయిన ఏకామవాధుడు ఈ యుగంవాడే. ఎండలో ఎండినవాడూ, వానలో తడవనివాడూ లేనట్లే తన నీతి వినని వాడు కూడా లోకంలో లేడని సగర్వంగా చెప్పుకొనిన కవి కుందవరపు దౌడప్ప కూడా ఈ యుగంలోవాడే. కవి రాజయిన శ్రీనాథుడు శృంగార నైషధాన్ని రచించాడు. నలచరితను హరిశ్చంద్రుని కథతో కలిపి పట్టు మూర్తి హరిశ్చంద్ర నలోపాఖ్యానం వెలయించాడు. అది నల చరిత్రను "సాగా"గా చెప్పిన కవి ఈ యుగంలోని చక్రపురి రాఘవాచారి. ఇతడు "అవనిలో కవిరాజులైనట్టి పరసకవుల సత్కృపన" అని చెప్పుకొన్నా మహాకవులను అనుకరించలేక కవిగా మాత్రమే మిగిలిపోయాడని సోదాహరణంగా నిరూపించారు ఆరుద్రగారు

ఈ యుగంలో ఉన్న వాళ్ళలో ప్రముఖంగా చెప్పుకోవలసిన వారిలో ముద్దరాజు సోదరులు, చిత్రకవి పండితులు నలుగురు. తెలుగు శ్లేష, వ్యర్థి కావ్యాలకు తొలి వ్యాఖ్యాతలుగా వీరు చిరస్మరణీయులు. ముద్దరాజు పెదరామన రాఘవ పాండవీయానికి వ్యావహారిక భాషలో సలక్షణమైన వాఖ్య రాయటం చెప్పుకోతగినది. ప్రకటన కర్తలిది గ్రాంధిక భాషలో అచ్చువేయటం చెప్పుకోతగినది.

మహాకవులు లేకపోయినా పూర్వ గ్రంథాల సరసన నిలువదగిన ఉత్తమ కావ్యాలు లేకపోయినా, సంకలన గ్రంథాలతోను, ఒక చారితక గ్రంథంతోను, మహా కావ్యాలకు వ్యాఖ్యానాలతోను ఈ యుగం నూతనత్వం కలిగినది. మిగిలిన సంపుటాలన్నీ మహాకవులువ్రాసిన భయంతోనో భక్తితోనో మన వాళ్ళన్న ప్రేమతోనో చదివాం ఈ యుగంలో మన వాడని చెప్పు కోతగిన కొడప్ప గురించి వాలుగు పేజీలే ఉన్నా ఒక్క పద్యం కనబడిన కవి విశేషాలుకూడా తప్పని సరిగా చదివేట్లు రచించిన ఆరుద్రగారు కృతకృత్యులైనట్లే.

ఈ సంపుటానికి పీఠిక రాసిన నేలటూరివారు, ఆరుద్రగారు రెండవరకం సమాచారంతోనే సంతృప్తిపడినట్లు తెలుసుకొన్నామన్నారు. ఇంతకు ముందున్న కవుల చరితలు, సాహిత్య చరితలు, కవుల కావ్యాలు, పీఠికలు, రాజుల చరిత - ఇవి రెండవరకం సమాచారం కాదను కుంటాను మొదటిరకం సమాచారం కాసనాలే అయితే పెద్దలు కొమర్రాజు వారు, మల్లంపల్లి వారు, నేలటూరి వారు, నిడుదవోలు వారు వాటి "ఎప్పెన్సు" గ్రంథరూపంలో అందజేశారు. మళ్ళా వాటిని తిరగతోడితే విమర్శ ఇరవయ్యేళ్ళ వెక్కిపోవచ్చు.

ఆంధ్రయుగమా, సంధియుగమా, ఉషఃకాలమా, అని విమర్శకులు వేటవరకు తర్జనభర్జనలు చేస్తున్న నాయకరాజుల యుగసమీక్ష. కాకాతి పీఠికా ఉదే పదవ సంపుటంతోసం ఎదురు చూద్దాం.

అక్షరాల గవాక్షాలు

(కథా సంపుటి)

రచన: డా సి నారాయణరెడ్డి

పు: 196 వెల: రూ. 2

ప్రచురణ: యం. శేషాచలం అండ్ కంపెనీ

ప్రాప్తిస్థానం: ఎ పి బి డి. రాష్ట్రపతిరోడ్: నికింద్రాబాదు

"అక్షరాల గవాక్షాల"నుండి గాక "జీవిత గవాక్షాలు"నుండి ఇప్పుడిప్పుడే తొంగిచూస్తున్న శ్రీ సి. నారాయణ రెడ్డి "అభినవ" కవితా సంపుటి ఇది. 54 ఖండికలున్న ఈ సంపుటిలో 'అభినవ' కవితలు కొన్ని మాత్రమేవున్నా సంపుటి మొత్తానికి ఆ పేరే పాన్ని వర్తింపచేశారు ప్రచురణ కర్తలు. "అక్షర గవాక్షాలగుండా అనంత విశ్వాన్ని చూసిన ఈ కవి" ఆంధ్ర సాహితికి కొన్ని కావ్యాలు ప్రసాదించారు. తొలుత ఖండికలను ప్రచురించి "నవ్వని పువ్వు"గా ప్రవేశించారు. ఆ తర్వాత నిన్న-మొన్నటివరకు తమ రచనలలో అభినవ ప్రణంధకవి (నియోక్లాసికల్),కవిగా మాత్రమే నిలుచుండిపోయారు. ఇప్పుడిప్పుడే "జీవిత గవాక్షాల"గుండా ఆధునిక కవిగా తొంగిచూసే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ సంపుటిలోవున్న మొదటి 42 ఖండికలలో అభినవ ప్రణంధ కవిగా, కాలాచోట్ల భావకవిగా మాత్రమే నారాయణరెడ్డిగారు దర్శనమిస్తున్నారు. ఆ కవితలలో "సంగీతాత్మ" ఎక్కువగా, 'కవితాత్మ' తక్కువగా వెంటనే కనబడుతుంది.

ఒక పాటుకత్తె రొమ్ము కుదింపు
గని బిగిం
చిన వీణవోలె స్పందించిపోయితినిగాని;
ఆమె గుత్తపురనికయందు !
అణగారివడు
మాతృభావన లేశమా! తమ్మెరుగనైతి"

అని తమ 'అంతర్మథనం'లో ఎంతో ఉదాత్తంగా-కరుణ రసపూరితంగా కనపడిన కవి అంతలోనే "ఇనుకదిబ్బను పూరగుడిసె యొక్కటి కట్టుకోలేక కటకటాబడితి"; అని కొంత వాస్తవం నుండి "నిజాయితీనుండి దూరంగా కనపడతారు. ఆ కవితలోనే చివరి ఎని మిది పాదాల్లో కేవలం గద్యరచనా ధోరణికప్పి "కవితాత్మ" అనుపడదు.

కవికి ప్రియమైన పదము 'గుండియ' ఇది చాలాసార్లు ప్రయుక్తమై చాలా విధాలుగా పద్య భాషాధోరణిలో అభినవకలేకుండా పాత ఫక్కీలో నే వున్నాయి. బహుశా ఇవి రెడ్డిగారి తొలిదినాల కవితా ఖండికలు కావచ్చును.

మా శాస్త్రాంధస్సులో గేయరీతిలో చెప్పడం ఈ కవికి అలవాటు అయినా 'జీవన కేళి'లో ఆధునికత వాస్తవంగా 'ఆత్మపాప'లోవున్నా గుండెలను తాకుతుంది.

"పెదవులపై తిరుగువెట్టి
అదికించిన చిరునవ్వులు
ఎడదలపై ప్రాణాలూట్లు
పొడిచే గొంగళి పువ్వులు"

+ × +

"గాను గెద్దువలె గమ్య
స్థాన మెరుంగని యాత్రలు
రంగము విడినను ముఖము
రంగులు కడుగని పాత్రలు

"ఎడారి" ఖండికలో "ఇదీ ఎడారి; కూనాన్నికి మృదులమైన మారుపేరు" అని ఎడారిని మృదులమకడం అవాస్తవికత.

ఈ సంపుటిలో "వైనా"ను అభినందిస్తూ "మన జాతిని తెరదించెడు కవి విరుగుడు కాకపోదు" అనే ధోరణిలో "భావకవి" లక్షణమేతప్ప 'ఆధునికకవి ధైర్యం' ఏమాత్రం వ్యక్తంకాలేదు.

డా. సి. నారాయణరెడ్డి అప్పుడప్పుడు వ్యక్తులపై గీతాలు కూడా రచించారు. రామరాజ్, కందుకూరి, గురజాడ, టాగోర్,గిడుగు, నెహ్రూ, గోపీచంద్ తదితరులపై తమ భావాలను వ్యక్తంచేశారు. వాటిలో కొన్ని ప్రచార గీతాలుగా, కొన్ని 'గుండెలను మీటే' గీతలుగా వున్నాయి.

"అభినవ కవిత్వం" అన్నప్పుడు సమకాలీన జీవితంపై అనుభవంలో మరగి, అధునాతనమైన భాషలో ఆధునిక ఫక్కీలో వ్యాసయాన్ని తాకేవిధంగా చెప్పగలిగాలి. ఆ ప్రయత్నం కేవలం "మాట్లాడే స్మృతులు"నుండిగాక. "పల్చని అంగీలో దాగివున్న పచ్చి ప్రవాలను, వదుగురికి చూపేముందు ప్రతిమనిషి తనలోకి తొంగి చూసుకోవాలి"

అనేవిధంగా వాస్తవాన్ని గుర్తించి కవి తమ "గుండె దడలి" ఇంకా లోతుగా వినడం మంచిది.

'శాపిరంగు పొగలు', 'మలుపు', 'జగత్తు మత్తుగా పడుకుంది', మాట్లాడేమౌని, "అజ్ఞాతవాసం", "అతరాల గవాక్షాలు", అభినవ కవితకు దగ్గరగా నిలిచి మననం చేసుకోడానికి ఆస్కారం కలిగించిన ఖండికలు

సంపుటిలోని "బాపు" రేఖాచిత్రాలు జీవాన్ని చేవాన్ని కల్పించి కవి ఉహా చిత్రాలను కట్టెదుట నిలిపి, కన్నుల పండువ చేస్తున్నాయి.

పుష్పాస్థలి

(కథల సంపుటి)

సమర్పణ:నవ్యసాహితీసమితి విజయవాడ శాఖ పు: 94 వె: 1-75 ప్రతులకు పోతుకూచి ఏజన్సీస్ 208, మ్యాలోయిగూడా, నికింద్రాబాదు.

నవ్యసాహితీసమితి,విజయవాడశాఖ వారు అనుబంధ ప్రచురణగా వెలువరించిన ఈకథల సంపుటిలో కథానికల వంటివి 7 రచనలు వున్నాయి.

శ్రీశాలవాధబట్ల వీరభద్రశాస్త్రి రచించిన అయిదు కథలు,శ్రీపోరుగంటి రామకృష్ణ,ప్రసాద్ వ్రాసిన రెండు కథలు ఈసంపుటిలో వున్నాయి మొత్తం 7 కథలు చదివిన తర్వాత ఈరచయితలు ఈకథలను అనవసరముగా పుస్తకరూపంగా ఎందుకు వేసారో అని పాఠకుడికి జాలికలగక మానదు.

ఒక్కకథలో కూడా శిల్పానికు కావలసిన సాంకేతిక లక్షణాలు ఎక్కడా కనపడవు వాస్తవ సంఘటనలను వీరు స్వీకరించినాఅసలు అసంఘటనలు అనేవి కథలుగా రాయడానికి ఎంతవరకు అర్హమైనవి అనేది ఒక ప్రశ్న ఎలాంటి ఇతివృత్తాన్నయినా కథగామల చగలిగే చాకచక్యంకూడా యెక్కడా లేదు. మధ్యతరగతి కుటుంబాలలోని అతిసామాన్యాలు విషయాలను పుత్తమామూలుగా చెపుకపోయారు.

ఒక సంస్థపేరుతో వెలువరించే ముందు అరచనల స్థాయిని కూడా పరిశీలించే అవసరం లేదని శాలోలునిర్వాహకుల ఉద్దేశ్యం.

స్వీకారం

కౌసల్యా పరిణయం

(పౌరాణిక నాటకం)

రచన: శ్రీ కొడాలి గోపాలరావు

పు: 81 వెల: 2-50

ప్రచురణ: ఆంధ్రరత్న బుక్‌డిపో తెనాలి-2

బాలనాగమ్మ

(నాటకం)

రచన: "నాగశ్రీ"

పు: 96 వెల: 1-50

ప్రచురణ: ఆంధ్రరత్న బుక్‌డిపో తెనాలి -2

ఇండోనీషియా పరిణామాల యెడల జపాను సంతృప్తి

విద్యాలయాల పునః ప్రారంభానికి సైనిక ప్రభుత్వ ఆజ్ఞలు

టోక్యో, మార్చి 20

ఇండోనీషియాలో సుహార్తో ప్రభుత్వాన్ని జపాను గుర్తించింది. సుహార్తో ప్రభుత్వానికి అవసరమైన ఆర్థికసహాయం చేయుటకు కూడా జపాన్ తన సంసిద్ధతను తెలిపింది.

ఈమధ్య ఇండోనీషియాలో జరుగుతున్న పరిణామాలు అచ్చట అనిశ్చిత పరిస్థితి అంతమై, ప్రశాంత వాతావరణము నెలకొనుతున్నట్లు జపాను మంత్రి వర్గము భావించింది.

జకార్తా, టోక్యోల మధ్య తంతి సంబంధాలు నిన్న తెంచి వేయబడ్డాయి టోక్యోతోనేగాక, అన్ని దేశాలతోనూ ఈ సంబంధాలను తాత్కాలికముగా తొలగిస్తున్నట్లు సుహార్తో ప్రభుత్వము ప్రకటించింది.

విద్యాలయాల పునః ప్రారంభం

ఇంతవరకూ మూసి ఉంచిన విద్యాలయాలను తెరువవలసిందిగా ఇండోనీషియా సైనిక ప్రభుత్వము ఆర్డర్లు జారీ చేసినట్లు అంటారా వార్తా సంస్థ ప్రకటించింది-

ఆధ్యక్ష భవనము ముందు పెట్టిన సైనిక కాపలా ప్రస్తుతము ఎత్తివేయ బడింది- సుకర్నో బోగోర్ భవనానికి విశ్రాంతికై వెళ్ళారు-

నగరములో నిర్మించబడిన రోడ్డు ప్రతిబంధకాలను తొలగించారు- ఇండోనీషియా పౌరులెవరూ దేశము విడిచి పోకూడదని సైనిక ప్రభుత్వం ఆర్డర్లు జారీచేసింది-

హయాత్‌నగర్ సమితి ఉపాధ్యాయుల సమావేశం

(మా విశేషరి)

హైదరాబాదు, మార్చి 30

28-3-66 న వని నిలువుదల దినమును జయప్రదముచేయ నన్నాపోలు హయాత్‌నగర్ సమితి ఉపాధ్యాయులు గతవారమునుండి ముమ్మరంగా పాగిస్తున్నారు. పహాడీషరీఫు, బాటసింగారం, సరూర్‌నగర్ మున్నగు ప్రాంతాలలో ఉపాధ్యాయుల సమావేశాలు జరిగాయి.

18-3-66 న హయాత్‌నగర్‌లో జరిగిన ఉపాధ్యాయ సమావేశములో శ్రీ బి శ్రీధర్ హైదరాబాదు జిల్లా సంఘ కార్యదర్శి ప్రసంగిస్తూ ప్రభుత్వము చేసిన హెచ్చరికను విమర్శించారు. సుమారు 5 లక్షల మందిలో ఒక్కుమ్మడిగా జరుగు వని నిలువుదల ఆందోళన బెదరింపులకు లొంగదు. ఈ బెదరింపులు, కక్షిన చర్యలు, బ్లాక్ మార్కెటీర్లపై, ఆహార ధాన్య గుత్తా వ్యాపారస్థులపై, పంట తల్లిని పాతరలో దాచి పెడుతున్నవారిపై గయి కొనిన ఈ ధరల పెరుగుదల ఉండనే ఉండకపోయేది. కరువుబత్తెం ఆందోళన కూడా ఉండకపోయేది- కరువు బత్తెం ఆందోళన కరువుతో ముడిపడి యున్నదని తన ప్రసంగములో నుడివారు. 26 మార్చి లోగా సెలవుదర ఖాస్తులను సమర్పించవలసినదిగా ఉపాధ్యాయులను కోరినారు. సభకు వైస్ వరసింహా అధ్యక్షతవహించారు సమితి సంఘ కార్యదర్శి శ్రీ రా ధా కృష్ణ కూడమాట్లాడారు. ఒక కార్యాచరణ సమితికూడ ఏర్పాటు చేయబడినది.

సూచన

ఇప్ప పువ్వు సేకరణ గురించి

నిజామాబాద్ జిల్లాలో ఇప్పపువ్వు (మోహ్వా) సేకరించి, కామారెడ్డి గవర్నమెంటు డిస్టిలరీకి సప్లయి చేయుటకు, మా పేర పెద్దయ మజూరు అయినది. గావున పై జిల్లాలో చన్ వైచేయించుటకు మొజాదారీ, అల్కావారీ, తాలూకావారీ, ఏర్పాట్లమీద చేయువారు యీ దిగువ అడ్రసుకు వచ్చి మాట్లాడవలెను. చన్ వైచేయించుటకు అనుమతి ఇచ్చెదము. ప్రస్తుతం పంట కాగున్నది. వీలను ప్రారంభ మగుచున్నది. యీ దిగువ వారితో అర్జంటుగా కలువవలెను.

కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్

6వ సంయుక్త వారం

నేడే ఉ॥ 11.30 గం. గొప్ప ప్రారంభం

(మామూలు ఆటలలో)

ఈ చిత్రం మ॥ బాసులో రు. 98,000/-

బెంగుళూరులో రు. 75000/- వసూలైన తర్వాత

హై॥ బాద్ కు వస్తున్నది



ప్రభాత్ - హై॥ బాద్

నేటినుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

11-30, 3-00, 6-15, 9-30



హైదరాబాద్-ఎ

శుక్రవారము ఆగస్టు 6

406.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 సుప్రభాతము, 6-15 భక్తి సంగీతము, 6-30 ఆంధ్రా, 6-45 మా తెలుగుతల్లి, 7-00 భక్తి సంగీతము, 7-15 సంగీత శిక్షణ 7.30 వాద్య సంగీతము 7.45 సుగమ సంగీతం, 8-00 ఆంధ్రా, 8-15 హిందీ, 8.30 విజయవాడ వరి 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

10వ సంయుక్త వారం

సీతారామాంజనేయ పిక్చర్స్ వారి

సంగీత లక్ష్మి

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, వాణశ్రీ, రమణ, ఎల్. విజయలక్ష్మి, సూర్యకాంతం, రమణారెడ్డి.

దర్శకత్వం: గిడుతూరి సూర్యం

సంగీతం: ఎస్. రాజేశ్వర్ రావు

కమల్ - హై॥ బాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

నేడే ప్రారంభం

అమర్ - చిక్కడపల్లి

శ్రీ బికల్ ప్రొడక్షన్స్

అగ్గిబరాటా

(తెలుగు)

విద్యాధర, దర్శకుడు: వి. విరలాచార్య

తా॥ ఎన్. టి. రామారావు, రాజశ్రీ, జానశ్రీ, రమణారెడ్డి.

22వ సంయుక్త వారం

విజయలక్ష్మి రాహత్

అమీర్ పేట ముషీరాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

అమర్ - చిక్కడపల్లి

నేడు, రేపు, ఆది 4 ఆటలు:

ఉ॥ 11-0, 2-15 6-15, 9-40

రేపటిమండి

నూర్ మహల్ - అంబర్ పేట

మరియు ప్రభాత్ - నిజామాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

10వ సంయుక్త వారం

ఓ. పి. రాల్హన్స్

ఫూల్ ఔర్ పత్థర్

(ఈస్టుమన్ కలర్)

తా॥ మీనాకుమారి, ధర్మేంద్ర, శశికళ, లీలాచిట్నీస్, లలితాపవార్, మదన్ మోహన్ కృష్ణ వగైరా.

నటరాజ్ - హై॥ బాద్ అజంతా - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30

ఆంధ్ర సమయాలలో అడ్వాన్సు బుకింగ్ కలదు

—మూవీస్ విడుదల

ఉ॥ 11.45 మాధ్యమిక పాఠశాల. 12 05 ప్రసార సమాప్తి.

12 30 శాస్త్రీయ శాస్త్రీయము. 1-00 తరుణ భారతి 1 30 ఆంధ్రా, 1.40 చిత్రపథ్ పి. 1-50 తెలుగు, 2-00 వాతావరణ సూచన, సుగమ సంగీత 2-10 ఉర్దూ, 2 20 చమాల్ మహల్ 2-45 ప్రసంగం 3-00 కన్నడ లోతలకు 3 15 మరాటీ లోతలకు 3 30 బాలానందం 4 00 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వరి 6 0 ఆంధ్రా, 6 05 హిందీ యువ వాణి (ఉర్దూ) 6-15 హిందీ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 వ్యావసాయిక విషయాలు 7.00, తెలుగు 7-15 రీతి 7 30 రాష్ట్రవిశేష వేదిక గోష్ఠి 7.45 రాత్రి జరిగిన పగటిపూట వార్తల సమీక్ష, గోలాశాస్త్రి 8 00 ప్రసంగము (హిందీ) 8-10 పరిచయపత్రం 8 20 అటల సమీక్ష (ఉర్దూ) 8 20 న్యూస్ రీల్ 8 40 చిత్రసీమ 9-00 ఆంధ్రా, 9-15 ఉర్దూ, 9 30 అఖిలభారత సంగీతము 11 00 ఆంధ్రా, 11-05 వాతావరణ సూచన, అనగనగనగ, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వరి, 7.45 ప్రసార సమాప్తి.

49-02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాద్ ఎ వరి, 9. 0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 సుబద్ధ సంగీతము 12 05 ప్రసార సమాప్తి.

మ. 12-30 హైదరాబాదు ఎ వరి, 2.20 లలిత సంగీతము 2.10 పల్లవి ఖిలయవిద్యాంసుడు 2-30 హైదరాబాద్ ఎ వరి 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వరి, 7.00 తెలుగు, 7-15 హైదరాబాదు ఎ వరి 8-20 సుబద్ధ సంగీతం 8 30 క్రీ॥ హైదరాబాదు ఎ వరి 9.15 వార్తలలో, 9.20 విరామ సంగీతము. 9-20 హైదరాబాదు ఎ వరి. 11 05 వాతావరణ సూచన. అనగనగనగ, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 వందేమాతరగీతంతో ప్రారంభం, ప్రసార విశేషాలు, 6-10 భక్తి సంగీతం, 6-40 ఆంధ్రా, 6-45 మా తెలుగుతల్లి, 6-50 ఆంధ్రా, 7-00 తెలుగు, 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 పాలవెల్లి 8-00 ఆంధ్రా, 8-15 హిందీ, 8-30 వాద్య బృందము 9.00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శాస్త్రీయ శాస్త్రీయము, 1.00 తరుణభారతి 1-30 ఆంధ్రా, 1-40 హిందీ 1-50 తెలుగు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5 35 లలిత సంగీతం, వద్య పఠనము, 6-00 ఆంధ్రా, 6-05 వాద్య బృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 పంటసీమలు, 7-00 తెలుగు, 7-15 హైదరాబాదు ఎ వరి 7.55 రాష్ట్రవిశేష వేదిక 7-45 బాటసారి 8-00 కల్పిత 8 30 న్యూస్ రీల్ 8 40 లలిత సంగీతము 9 00 ఆంధ్రా, 9-15 వార్తలలో 9 20 విరామ సంగీతము, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము అబిద్ హుసేన్ ఖాన్ వీణ దేవరోపై ఎ. జానకీరామ అయ్యంగార్, వీణ (ఢిల్లీనుండి రిలే) 11-00 ఆంధ్రా. 11-05 అవగణమున, ప్రసార సమాప్తి.

కొత్తగూడెం ఎరువుల కర్మాగారం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

అమెరికాలోని ఎలైడ్ కెమికల్స్ తోడ్పాటుతో కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం ఒకటి నెలకొల్పేందుకు, హిందూస్థాన్ ఎలైడ్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థకు లైసెన్సు లభించింది. ఈ కర్మాగారంలో సాలీనా ఒక లక్ష టన్నుల యూరియా తయారవుతుంది.

ఈ కర్మాగార స్థాపనకు, మొత్తము 22 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా. హిందూస్థాన్ ఎలైడ్ కెమికల్ సంస్థలోకి, ప్రపంచబ్యాంకునుంచి కోటి 60 లక్షల డాలర్లనూ, అమెరికాకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి విభాగాల సంస్థద్వారా రూపాయలలో, బాలుగయిదు కోట్ల రూపాయలనూ ఋణముగా పొందాలని సంకల్పించారు.

ఈ ఫ్యాక్టరీలో రాతనిలోగ్గునముడి పదార్థముగా ఉపయోగించాలని లోగడ అనుకున్నారు. అయితే యిప్పుడు లోగ్గుపదార్థములు, పెట్రోలియం వాఫ్ నాను ఉపయోగించ నిశ్చయించారు.

విజయనగరంలో ఆయుర్వేద సభ

విజయనగరం, ఆగస్టు 4

ఇటీవల విజయనగరములో జరిగిన విశాఖపట్నం జిల్లా ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్లు కన్వెన్షన్ కు డా॥ పంతులమామ హేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్లు ఆసోసియేషన్ అధ్యక్షులును ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులునగు శ్రీ కవిరాజ మోహన్ సభాపరిశీలకం చేశారు ఈ సభ విజయనగరం శ్రీ ధన్వంతరి వైద్యబృందం ఏర్పాటు చేశారు. పంతులుగారు శ్రీ సూర్యనారాయణ మూర్తి సభాపరిచయం చేశారు. శ్రీ డి. సోమేశ్వరరావు స్వాగతప్రసంగము చదివారు. శ్రీ అప్పల సూర్యనారాయణ అధ్యక్ష ప్రారంభసూచకపుష్పమాలలు సమర్పించి శ్రీ మోహన్ గారికి పట్టువస్త్రములు సమర్పించారు. శ్రీ టి.పి.జి. రామానుజాచార్య వైద్య బృందం చేయుచున్న కార్యక్రమము వివరించారు.

ఈ మోహన్ సభా ప్రారంభ సంభాషణలో ఆయుర్వేదోద్యమము ఆంధ్రలో ప్రారంభింపబడి రానున్న పదంబదుపాటి 50 సంవత్సరాలు బిందుతాయని యింతకాలం ప్రాక్టీషనర్లు స్వశక్తితోనే ఉద్యమము నడుపబడుచున్నదని ఇప్పుడిప్పుడే ప్రభుత్వజోక్యం ప్రారంభమైనదని చెప్పారు. ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ఆంధ్ర ఆయుర్వేద బోర్డును ఏర్పరచినతరువాత దాదాపు 17వేల మంది ఆంధ్రలోని వైద్యులను రిజిస్టరుచేసినదని ఇందులో పరీక్షలు పెట్టగల వైద్యులకు శాస్త్రపరిజ్ఞానముగా నిలయము, పాఠ్యగ్రంథము. ప్రచురించి దాదాపు 6వేల మంది వైద్యులను పరీక్షలనుండి కృతార్థులను చేయగలిగిందని ఇప్పటి ఫార్మసీలను కూడా రిజిస్టరు చేసి క్రమశిక్షణలో ఔషధములు తయారగుటకు మార్గదర్శనము చేయుచున్నదని యింకా చేయవలసిన కార్యక్రమాలు చేయుచున్నదని పూర్తి వివరములు ప్రసంగించినారు. ఔషధ ద్రవ్యములకొరతను గురించి బోర్డు కృషిచేయుచున్నదని త్వరలో అందుబాటుకు రాగల అనుకూలములుగలవని చెప్పారు.

రిజిస్ట్రేషను విషయములో అనేకమంది ప్రశ్నలకు సమాధానంచెబుతూ అందరిసాధకబాధకములు, అనుసరించవలసిన విధులలో పొరపాట్లు స్పష్టము చేశారు మరికొందరి సందేహములకు సమాధానము చెబుతూ ఆంధ్ర, తెలంగాణా రెండులోర్డులు కలసి ఆంధ్రప్రదేశ ఆయుర్వేద బోర్డు ఏర్పడవలసి యున్నదని అందుకు ప్రభుత్వ జోక్యం అసంతృప్తి కలిగించున్నగని మనము కొంత వత్తిడిచేస్తే ఆ చట్టం అమలుకు రాగలదని చెప్పారు. గ్రామీణ వైద్యులకు ఇప్పుడున్న విరాళములు అతిస్వల్పమని ఇచ్చిన గ్రాంట్సుతో నిరాహణలోని సాధక బాధకములు ప్రభుత్వదృష్టికితీసు కరావాలని వారు విరాళములు. వద్యాలల సంఖ్య కూడా పెరుగగలవ చెప్పారు. యీ సమస్యలన్నిటిని నివారించుటకు ఏకైక సంస్థగా ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్లు ఆసోసియేషన్ పనిచేయుచున్నదని దాని అనుసరణలో ప్రభుత్వులుగాను, అనుబంధశాఖలుగా ఏర్పడి మంచిపనులు ఒకే మార్గములో చేయుటకు సిద్ధము కావాలని ఆయుర్వేదానికి గ్రామీణ వైద్యులే పట్టుకొమ్మవంటివారని చెప్పారు. మరికొందరు సంభాషించిన తరువాత అధ్యక్షులు ప్రసంగించుతూ అభివృద్ధి కోరు వారంతా క్రమశిక్షణలో సంస్థలను బలపరచాలని శక్తిగలవారు ఎట్టి కార్యములయినా సాధించగలరని చెప్పారు.

శ్రీ సూర్యనారాయణ మూర్తి వందనసమర్పణతో సభ ముగిసింది.

నగరాలలో సమాజాభివృద్ధి పథకాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

వేర్వేరు రాష్ట్రాలలోని నూతన పట్టణాలూ, నగరాలలోనూ కొద్ది ఎత్తున సమాజాభివృద్ధి పథకాలను ప్రారంభించే విషయంలో ఇంతవరకూ జరిగిన పని, నిన్న పాయుకాలము పాటియాలా భవనములో సమన్వయ సంఘం రెండవసారిగా సమావేశమయి పట్టణ ఆరోగ్యశాఖమంత్రి శ్రీ బి.యస్. మూర్తి సమీక్షించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులూ, ప్రభుత్వంలో విద్య, సాంఘిక భద్రత, సమాజాభివృద్ధి, సహకారము వంటి మంత్రిత్వశాఖల తరపు ప్రతినిధులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్థానికంగా వారికివారే చొరవచేసుకునేట్టు చూడడంద్వారా పట్టణాల, నగరాల జీవితా మౌలికవసతులలో మార్పు తెచ్చేందుకూ ఆయా పురపాలకసంఘాల లేదా నగరపాలకసంస్థలూ ప్రభుత్వమూ ఇచ్చే సహకారముతో పట్టణ ప్రాంతాలలో జీవన స్థితిగతులను మెరుగుపరచడానికిగాను కొద్దిఎత్తున ఈ సమాజాభివృద్ధి పథకాలను చేపట్టడమంటూ జరిగింది.

శ్రీ బి.యస్ మూర్తి తమ ప్రారంభోపన్యాసములో ఇలాంటి ప్రాజెక్టులు ఇరవయ్యింటి భారత ప్రభుత్వం కిరుడు ఆమోదించి ప్రస్తుతి చాలారాష్ట్రాలు ఈ కార్యక్రమములో సమాజ ఉత్సాహాసక్తులను కలగచేయ పోటీనా ఇంతవరకూ సుమారు పద మూడింటిని మాత్రమే ప్రారంభించడానికి వీలయిందని చెప్పారు. ఇంతవరకూ ఆమోదించిన ప్రాజెక్టుల విషయంలో పరిపూర్ణముగా జరుగుతున్నదో అంచనావేశాకనే మరికొన్నిటిని ప్రారంభించే పంగతి ఆలోచించాలనీ ప్రభుత్వము నిశ్చయించిందన్నారు. కొద్దిఎత్తున ప్రారంభించిన పథకాల ద్వారా గడించిన అనుభవంవల్ల పూర్తి ప్రయోజనం పొందేదుకు వీలుగా పరిశోధనలు జరిపి అదిమంచే పని కాగోగులను అంచనా కట్టేందుకయి ఆరోగ్యమంత్రిత్వశాఖలో ఒక ప్రత్యేక విభాగము ఏర్పాటయిందని కూడా తెలియచేశారు మంత్రి శ్రీ బి.యస్ మూర్తి.

తిరుమలై కొండలపై వర్ణచిత్రాలు

తిరుపతి, ఆగస్టు 4

తిరుపతి- తిరుమలై కొండలపై స్వామి శ్రీ వేంకటేశ్వర దేవాలయ ప్రాకారాలపై "శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యము" "సుప్రభాతం"ను ప్రతిబింబించే వర్ణచిత్రాలను వేయించాలని తిరుపతి దేవస్థానం లోర్డు నిర్ణయించింది. ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ జి.జగన్నాథం అధ్యక్షతన హైదరాబాదులో సమావేశములో ఈ వర్ణచిత్రాలను వేయించడానికి ప్రఖ్యాత చిత్రకారులు నుండి మాస్టరి చిత్రాలను లోర్డు ఆహ్వానిస్తున్నది.

పాలకొల్లు జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థిసంఘం

హైదరాబాదు, ఆగస్టు 4

జిల్లా పరిషత్ హైస్కూలు పాలకొల్లు విద్యార్థిసంఘం ఎన్నికలు దుష్ప్రచారం విద్యార్థులను ఎన్నుకొనడమైనది.

ఉపాధ్యక్షులు ఎస్. వర్మలు, కార్యదర్శి ఎం.డి.సాలిక్రీక్, జాయింట్ కార్యదర్శి ప్రభాకర్, గ్రంథాలయ కార్యదర్శి ఎస్. రామచంద్రరావు, సాంస్కృతిక కార్యదర్శి జి. జాన్ బాబు, ఆరోగ్య కార్యదర్శి ఎమ్. జగయ్య, సాంస్కృతిక కార్యదర్శి ఎ. కృష్ణరామారావు జాతీయ ప్రతినిధి కుమారి కె. కళ్యాణి.

రేపే ఉ॥ 11-00 గం.లకు మార్నింగ్ షోతో

గొప్ప ప్రారంభం



తా॥ అంజలి, గీతాంజలి, గుమ్మడి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, ఉదయకుమార్, చలం వగైరా.

సాగర్ హై॥ బాద్ అంజలి సికిం॥ బాద్

ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9 30

అంజలి - సికిం॥ బాద్ ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

మరియు

లక్ష్మి- వరంగల్ తీరందాజ్ -శ్రీనగర్

—ఉషా రిలీజ్

12-8-66 శుక్రవారం మ॥ 12-30కు

గొప్ప విడుదల

రాయల్ - హైదరాబాద్ నటరాజ్ సికిం॥ బాద్

నేటినుండి 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

న్యూయార్క్ కాలింగ్ సూపర్ డ్రాగన్



దక్షిణదేశమంతటికీ థియేట్రల్ బుకింగ్ కొరకు సంప్రదించండి:

మెసర్స్: శ్రీ బాలాజీ పిక్చర్స్ రాష్ట్రపతిరోడ్ సికిం॥ బాద్

6వ సంయుక్త వారం

ప్రవణపేయమైన పాటలు, కన్నుల పండువైన నృత్యాలతోగల ప్రణయ గాథా చిత్రం

శక్తి ఫిల్మ్స్:

సావన్-కి-ఘటా

(ఈస్టుమన్ కలర్)



తా॥ మనోజ్‌కుమార్, శర్మిలాటాగూర్, ముమ్‌తాజ్, ప్రాణ్, ప్రేమ్ నాథ్, సుందర్, జీవన్.

నిర్మాత, దర్శకుడు: శక్తి సామంత

సంగీతం: ఓ. పి. నయ్యర్

లిబర్టీ హై॥ బాద్ ప్రకాశ్ హై॥ బాద్ మినర్వా సికిం॥ బాద్

రోజూ 3 ఆటలు: 3-15, 6-30, 9-30

—శ్రీ పనీ కార్పొరేషన్ రిలీజ్

2వ వారం

అత్యద్భుత సాహసకృత్యాలుగల అనవమాన చిత్రం

దిడ్రమ్స్ ఆఫ్ డెస్టినీ

(ఈస్టుమన్ కలర్)

నటరాజ్ సికిం॥ బాద్

ఆటలు. 3-30, 6-00, 9-30

అద్భుతాకర్షణ:

కర్మ్యా కార్టూన్ 2 రీల్స్

బాటమ్ ఆఫ్ ది ఓషన్ - 2 రీల్స్

-శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

నిడిగల్ శివారు లంబాడీ ప్రజల దీనావస్థ

నష్టపరిహారంగా ఇస్తున్న భూములను వెంటనే చూపాలని

ప్రజల విజ్ఞప్తి

నల్లగొండ, మార్చి 20

దేవరకొండ తాలూకాలోని నిడిగల్ శివారులోవున్న కాల్మూతండాకు చెందిన లంబాడీ ప్రజల భూములు హాగార్జునసాగరు కాలం ముంపునకు గురిఅవుతున్నందున వారి భూములకు ప్రభుత్వం ఇవ్వవలసిన న్యాయమైన నష్టపరిహారం సక్రమంగా తగు మొత్తములో చెల్లించబడలేదు.

ఇక్కడి లంబాడీ ప్రజలకు దగ్గరలోని పెద్దగట్టుపై వేద్యానికి, ఇళ్ళకు భూములను ప్రభుత్వం మంజూరు చేసినది- ఆ భూములను ఇస్తామని దీపూటీ కలెక్టరు ఈ తండా ప్రజలకు వ్యయంగా వాగ్దానం చేశారు- అవిశ్వాసంతో ఈ ప్రజలు పెద్ద గట్టుపరకు రోడ్లు వేయడానికి క్షమదానంచేశారు. కావులను కూడా ఉచితంగా కత్తార్చారు. కాని పెద్ద గట్టుపైవున్న భూములను ఈ ప్రజలకు మంజూరు చేయడానికి లాభం కాదాని కొందరు అధికారులు కోరుతున్నందున ప్రజలు నిరాశ-నిస్పృహలు లోనైనారు. ఈ తండా ప్రజలు అధికారులకు ఉచితంగానే పంటలెరుకు, నెయ్యి, తేనె, మేకలు పరభరా చేసినారని అయినా వీరికి వాగ్దానం చేసినపెద్ద గట్టుభూమిలభించలేదని తండావాసులు ఆరోపిస్తున్నారు

ప్రస్తుతం ఈ ప్రజలకు న్యాయ సమ్మతంగా రావలసిన పేదరుభూమి, ఇళ్ళకోసం భూమిలేనందున వీరు నిలవనీడలేకుండా వున్నారు.

తమ ఆగచాట్లను వీరు అధికారులకువిన్నవించి చేసుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది-

కొన్ని రోజులలోనే ముంపునకు గురిఅవుతున్న ఈ శివారు ప్రాంతం తండా ప్రజలకు వెంటనే రేకులగడ్డ వద్దగాని ఇంకా ఇతర గ్రామంవద్దగాని భూములను మంజూరు చేయవలసిందని లంబాడీ ప్రజలు దీనముగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ వార్షిక సభలు

హైదరాబాదు, మార్చి 20

అధికారంనుండి కాంగ్రెసు పక్షాన్ని తొలగించుటకు వీలుగా ప్రతిపక్షాలన్నీ ఏకమై వచ్చే సాధారణ ఎన్నికలలో విజయం సాధించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ వి.ముకుంద రెడ్డి విజ్ఞప్తి చేశారు.

నగరంలో జరుగుతున్న సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర మహా సభలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ రెడ్డి ఈ విషయంచెప్పారు. మహాసభకు రాష్ట్రం నలుమూలలనుండి 75 మంది ప్రతినిధులు వచ్చారు.

భూ సంస్కరణలను ప్రభుత్వము అమలు జరుపకపోవటంచేత ఆహారోత్పత్తి దెబ్బతిన్నదని శ్రీ రెడ్డి వివరించారు.

పార్టీ కార్యదర్శి శ్రీ టి.కె. ఆర్. కార్తిక్ వార్షికనివేదికను సమర్పించారు.

శ్రీ బ్రదిరిశాల్ పెట్టి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

....—

జనగామలో కాలేజీస్థాపనకు విజ్ఞప్తి

(మావిలేఖరి)

జనగామ, మార్చి 20

వరంగల్ జిల్లా జనగామ పట్టణములో తక్షణమే కాలేజీ నిర్మించాలి. అని పట్టణయువజనసంఘముడిమాండ్. 16-3-66 న పట్టణ యువజన మహాసభ. శ్రీ కె. వేంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. దాదాపు 70 మంది సభ్యులు పాల్గొన్నారు. జి. యాదగిరి జిల్లా యువజన సంఘ కార్యదర్శి మహాసభకు ప్రారంభోత్సవము చేస్తూ నేటి రాష్ట్ర యువజనులపై నేటి పరిస్థితి యువజనుల కర్తవ్యంపై ప్రసంగించారు. సి. హెచ్. నర్సారెడ్డి పట్టణ యువజనసంఘ కన్వీనర్ రిపోర్టు ప్రవేశపెట్టారు. సక్రమమైన రిపోర్టును రూపొందించాలని మహాసభ కోరింది. అధ్యక్షులు శ్రీ సి. హెచ్. నర్సింహారెడ్డి ఉపాధ్యక్షులు సి. హెచ్. శామ్ సుందర్ రెడ్డి కార్యదర్శి వి. నర్సయ్య ఉపకార్యదర్శి శ్రీ యస్.వేంకటయ్య సి. హెచ్. యాదగిరి శ్రీ జి. యాదగిరి శ్రీ యింజాల. శ్రీ యం. శిష్టయ్య, శ్రీ యం.కాలయ్యగార్లతో మాతన కమేటి ఎన్నుకోబడినది. హైస్కూల్ యున్న జనగామ పట్టణములో ఒక కాలేజి నిర్మించాలని నీటి వనరులద్వారా పట్టణములో నీటి వసతి కల్పించాలి అని స్థానిక ప్రభుత్వ వైద్య సదుపాయాలు సక్రమముగా జరుగాలి అని ఈ యువజన మహాసభ కోరింది-

రక్షణ దళాల శక్తి సామర్థ్యాలు భారత జాతికి గర్వకారణం

నిర్ణీత లక్ష్యం మేరకు రక్షణ ప్రణాళిక అమలు

న్యూఢిల్లీ, మార్చి 20

భారత సైనికులు దేశ ప్రజల ప్రేమాభిమానాలను విశేషంగా చూరగొన్నారనీ, ప్రజల హృదయాలలో వారి మూర్తులు చిరస్థాయిగా నిలిపోయాయనీ, యిటీవల భారత-పాకిస్థాన్ సాయుధ పోరాటంలో భారత సైనికులు విశేష ధైర్య సాహసాలను ప్రదర్శించి వీరోచితంగా పోరాడారని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ 1965-66 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడించబడింది. ఆ వార్షిక నివేదిక మొన్న విడుదల చేయబడింది. భారత సైనికుల వీరోచిత చర్యలు భారత జాతికి గర్వకారణమైనవని కూడ ఆ నివేదికలో పేర్కొనబడింది.

భారత-పాకిస్థాన్ సాయుధ పోరాటంలో 2768 మంది మరణించారనీ, 8444 మంది గాయపడ్డారనీ, 1507 మంది జాడ తెలియలేదనీ, గాయపడిన వారిలో 5586 మంది అస్పత్రులనుంచి విడుదలై తిరిగి కొలువులో చేరారనీ, 886 మందికి కోలుకోవడానికి సెలవు యివ్వడం జరిగినదని యీ నివేదికలో పేర్కొనబడింది. పూర్తిగా వికలాంగులైనవారి సంఖ్య 462 అనీ, జాడతెలియనివారిలో 1006 మంది పాకిస్థాన్ లో యుద్ధ ఖైదీలుగా వున్నట్లు తర్వాత తెలిసిందనీ, యుద్ధ ఖైదీల మార్పిడి ఒప్పందం క్రింద వారందరూ భారతదేశానికి తిరిగివచ్చారనీ ఆ నివేదిక తెలుపుతున్నది.

రక్షణ ప్రణాళిక

సాయుధ దళాల విస్తరణ, ఆధునికీకరణ, పరికరణలకు, 1964 నుంచి 69 వరకూ రు. 5000 కోట్లు రక్షణ ప్రణాళికలో కేటాయించబడినదనీ, ఈ రక్షణ ప్రణాళిక అమలు కొనసాగుతున్నదనీ 1966-67 లో వ్యయం నిర్ణీత మొత్తం మేరకే వుండగలదనీ, వైమానిక దండయాత్ర ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకునే ఆ ప్రణాళిక రూపొందించడం జరిగినదనికూడ పేర్కొనబడింది.

ఇటీవలి సాయుధ పోరాటం సమయంలో కొన్ని విదేశాలు భారతదేశానికి సహాయం నిషేధం విధించడంవల్ల, రక్షణ అవసరాలకు విదేశాలమీద ఆధారపడవలసినపరిస్థితినితొలగించడానికి తీసుకోవల్సిన చర్యలను పరిశీలించడం జరిగినదనీ, రక్షణకు అవసరమైన పరికరాలు, సరకులు, దేశంలోనే లభింపచేయడానికి అన్వేషణ చురుకుగా సాగుతున్నదనీ ఈ నివేదికలో పేర్కొన్నారు. ఇందు నిమిత్తం రక్షణ మంత్రిత్వశాఖలో సహాయ విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేశారనీ, 1965 నవంబరుమంచీ అదనపు కార్యదర్శి అధ్యక్షతనక్రింద పథక రచనా శాఖను కూడ ఏర్పాటుచేశారనీ, ఈ నివేదికలో తెలియచేయబడింది.

మొదట్లో కచ్ వద్ద, తర్వాత యుద్ధ విరమణ రేఖ. అంతర్జాతీయ సరిహద్దులవద్ద పాకిస్థానీ దురాక్రమణను ప్రతిఘటించడంలో భారత దళాలు విశేష మైన శౌర్య, సాహసాలను ప్రదర్శించాయనీ, 1965 లోని సంఘటనలు మనకు అగ్నిపరీక్ష వంటివనీ, యిటు పాకిస్థాన్ సైన్యాలను ఎదుర్కొడమేగాక, అటు చైనా ప్రమాద నివారణకు చర్యలు తీసుకోడం జరిగినదనీ, ఈ నివేదికలో తెలియచేయబడింది.

వైమానిక దళం

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పోరాటంలో భారత వైమానిక దళం 1965 లోనే మొదటిసారిగా రంగంలోకి వచ్చిందనీ, వైమానిక దళ సిబ్బందికి తమ విధి బాధ్యతలను కడు సమర్థంగా, కడు ప్రశస్త పనీయంగా నిర్వహించి. భారత దేశానికి కీర్తి, ప్రతిష్ఠలు తెకూర్చారనీ, ఈ నివేదిక తెలుపుతున్నది.

హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థ కొన్ని మారుత్ విమానాలను వైమానిక దళానికి అందజేసిందని యీ నివేదిక వెల్లడించింది. వైమానిక దళం అదనపుగా కొన్ని గ్నాట్ విమాన దళాలను ఏర్పరచుకుంది. ఈ ఏడాది చివరిలోగా మరికొన్ని గ్నాట్ విమాన దళాలను లేదా మిగ్ విమాన దళాలను ఏర్పరుచుకుంటుంది. హాంపైర్ విమానాలను పూర్తిగా రద్దుచేస్తారు- వైమానిక దళానికి యుద్ధ రంగంలో మరింత సహాయభూతంగా వుండేందుకు రవాణావిమానదళాన్నీ, హెలికాప్టర్ విమాన దళాన్నీ పెంపొందించేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయి.

వైమానిక రక్షణ వ్యవస్థల మరుగుపరిచే కృషిలో గణనీయమైన ప్రగతి సాధించబడింది. రాడార్ సెట్లలో కొన్ని అప్పుడే అందాయి. వైమానికదళ సిబ్బందికి శిక్షణయిచ్చే నిమిత్తం వీటిలో ఒకదానికి ఒక విమానాశ్రయంలో నెలకొల్పారు

వైమానికదళ శిక్షణ పరిషత్తు

హైదరాబాదులో వైమానిక దళ శిక్షణ సంస్థను నెలకొల్పాలన్న ప్రతిపాదన ఆమోదించబడింది. ఈ సంస్థ ఏర్పడిన తరువాత, విమాన తోడరుకులకూ, వాటి గేటర్లకూ ప్రీ కమిషన్ శిక్షణ అక్కడే గరపబడుతుంది. గ్రౌండ్ ఆఫీసర్ల వైమానికుల శిక్షణ పథకాలను సవరించారు. సాంకేతిక శిక్షణ శాలాన్ని 52 వారాలనుంచి 66 వారాలకు పెంచారు. ఈ సంవత్సరారంభంనుంచీ, సాంకేతికేతర సిబ్బంది శిక్షణ శాలాన్ని కూడా 26 వారాల నుంచి 52 వారాలకు పెంచారు.

యుద్ధ రంగంలోని దళాలకు సరుకు సరఫరా ఏర్పాట్లలోగల లోపాలను సరిదిద్దేందుకు యిటీవలి అనుభవం దృష్ట్యా, వైమానికదళ ప్రధాన కార్యాలయం తగు చర్యలు తీసుకుంటుంది.

నౌకాదళం

పాకిస్థానుతో యిటీవల జరిగిన సంఘర్షణలో, మన నౌకాదళం మన రేవులకు తగు రక్షణ కల్పించింది. వ్యాపార నౌకలకు భద్రత కల్పించి నౌకల రాకపోకలు సాగే మన అంతర్జాతీయ వ్యాపారాన్ని పాకిస్థానీ నౌకలు భంగపరచకుండా కాపాడింది-

నౌకాదళాన్ని ఆధునికపరిచి, మరింత పటిష్ఠం చేసేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయి- కొత్త నౌకలను ఖరీదుచేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి- గార్డెన్ రీచ్ వర్క్ షాపులోనూ, మజగాన్ డాక్స్‌లోనూ అనుబంధ కౌశలను చాలా వాటిని నిర్మిస్తున్నారు-

ఆయుధ కర్మాగారాలు

ఆయుధ కర్మాగారాలను ఆధునికీకరించి, అభివృద్ధిపరిచేందుకు ఒక సమగ్రమైన పంచవర్ష ప్రణాళిక రూపొందించబడింది- ఆయుధోత్పత్తి గణనీయంగా పెరిగింది- అనేక కొత్త ఆయుధ సామగ్రుల ఉత్పత్తి కూడా సమీక్షా కాలంలో ప్రారంభించబడింది-

నిన్నటు ప్రారంభించబడిన పరమ శతఘ్నుల ఉత్పత్తి కార్యక్రమం చురుకుగా సాగుతోంది. మేలిరకం పర్వత శతఘ్ని రూపొందించబడింది.

1964-65 నాటి ఉత్పత్తి స్థాయిని నిలబెట్టడమేగాక 1965-66 లో దానిని మరింత వృద్ధిచేశారు. దేశములోనే అనేక కొత్త ఆయుధ సామగ్రుల ఉత్పత్తిని ప్రారంభించడంతో విదేశ మారక ద్రవ్యం గణనీయమైన మొత్తములో ఆదా అయింది. రక్షణశాఖ వైజ్ఞానిక పరిశోధన శాలయాలలో కూడా ప్రయోజనకరమైన, ప్రశంసనీయమైన కృషి జరుగుతోందనికూడా యీ నివేదికలో వివరించబడింది-

పంచాయితీరాజ్యా వ్యవస్థను రద్దుచేసే సమస్యలేదు

వ్యవస్థపై సభ్యుల విమర్శలకు పంచాయితీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య జవాబు

హైదరాబాదు, మార్చి 20

పంచాయితీ రాజ్యవ్యవస్థ పనిచేయటంలో కొన్ని లోపాలుండవచ్చునీ. అంతమాత్రం చేత దానిని రద్దుచేయటముతగదనీ. పంచాయితీరాజ్ మంత్రి డా॥ లక్ష్మీనరసయ్య అన్నారు.

పంచాయతీ డిమాండుపై శాసన సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ వ్యవస్థ పనిచేయడ లో ఉన్న లోపాలను తొలగించాలని మాచించారు-

పంచాయతీరాజ్ వ్యవస్థ ఇంకా పరిశోధనా దశలో దాటలేదనీ; అందు చేత దానిలోకొన్నిలోపాలుండవచ్చునీ మంత్రి అన్నారు. పిల్లలను తలిదండ్రులు ఇంటినుండి తరిమివేయలేకపోతే కొన్ని లోపాలు జరుగుతున్నాయన్న కారణంచేత పంచాయితీ రాజ్యా వ్యవస్థను రద్దుచేయలేమన్నారు.

కొన్ని పంచాయితీలలో ధనదుర్వినియోగం వంటికొన్ని అవకతవకలుజరిగి వుండవచ్చునీ, కొన్నిచోట్ల పంచాయితీలలో ఇవి బహు తక్కువశాతం మాత్రమేనని మంత్రి అన్నారు, పంచాయితీ రాజ్ ఉపాంగాలలోజరిగే లోపాలకు వీటి అధ్యక్షులు అనుభవ శూన్యులు కావటమే కారణమని తన స్వానుభవాన్ని మంత్రి వివరించారు.

పంచాయితీ సమితుల పాలనను అజమాయిషీ చేయుటకు ఒక అధికారి వుండాలని సభ్యులు చేసిన సూచనను మంత్రి అంగీకరించారు దాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

పంచాయితీరాజ్య వ్యవస్థ అధికార పార్టీ ప్రాబల్యానికి సాయపడుతున్న సూచనను మంత్రి నిరాకరించారు. ఇలాగే, ప్రతి పథకాల అధీనంలోవున్న పంచాయితీరాజ్ సంస్థల యెడల ప్రభుత్వం నవతిక్లిప్తి ప్రేమను ప్రదర్శిస్తున్న దన్న ఆరోపణను మంత్రి ఖండించారు.

పంచాయితీ సమితులలో శహపీలు ఆఫీసులను కలిపివేయాలన్నసూచనను మంత్రి నిరాకరించారు,

గ్రామపంచాయితీ దశాల ఉనికి అసత్యమన్న వాదనను మంత్రి ఖండించారు,పంచాయితీల్లు క్రమశిక్షణ గలిగిన వారని సైనికాధికారులు పొగిడారని మంత్రి చెప్పారు,

మంత్రి సమాధానం తర్వాత, సభ వారుడిమాండును ఆమోదించారు-

--

మొక్కల సంరక్షణలో ఉత్తర ప్రదేశ్ రైతులకు శిక్షణ

లక్నో, మార్చి 19

చతుర్థ ప్రణాళిక కాలంలో మొక్కల సంరక్షణ పథకం క్రింద ఐదు లక్షలమంది రైతులను సుశిక్షితులను చేయటానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది-

ఈకార్యక్రమాన్ననుసరించి1966-67 సంవత్సరంలో, యాభై వేలమంది రైతులకు శిక్షణ ఇవ్వబడుతుంది-

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సమావేశం

నిలుపుదల

మేజిస్ట్రేట్‌చే ఆజ్ఞలు జారీ

విశాఖపట్నం, మార్చి 20

నిన్న ఇక్కడ ప్రారంభమయిన ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేటుసమావేశం శాంతిభద్రతల ముప్పుకారణ మేజిస్ట్రేట్ చెలికాడ్ ద్వారా నిలిపివేత ఆజ్ఞలుజారీ చేసినందువలన వాయిదా పడింది.

ఈ శాస్త్రీయ ఇంటర్వెన్షన్ (నిలిపివేత) నోటీసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడిమీద కొన్ని నిబంధనలను విధించినది.

విశ్వవిద్యాలయం సవరణ చట్టము (1966) ననుసరించి ఆంధ్ర కళాశాల ప్రిన్సిపాల్స్ ఎయిడెడ్ కాలేజీల ప్రతినిధులు ప్రభుత్వము చే నామినేట్ చేస్తే నియమించబడకుండా మార్చి 19 నాటి సమావేశంతోపాటు ఇకముందు సెనేట్ సమావేశములో పాల్గొనడానికి వీలులేదని ఈఆజ్ఞ ఉపాధ్యక్షుడిని ఆదేశించినది.

సవరణచట్టం ఫిబ్రవరి 2నుండి అమల్లోకివచ్చింది.

....

నోట్ బుక్కులపై అమ్మకం పన్ను మినహాయింపు

శాసన సభలో రెవిన్యూ మంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 20

విద్యార్థుల నోట్ బుక్కులపయి పనులు చేయబడుతున్న అమ్మకపు పన్నును ఉపసంహరించే అంశాన్ని తాము పరిశీలించగలమని నేడు శాసన సభలో రెవిన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి అంగీకరించారు.

ఈ పన్నును మినహాయించాలని నేడు అసెంబ్లీలో ప్రశ్నల కాలంలో చాలామంది సభ్యులు కోరారు. పుస్తకాలు పత్రికలపయి అమ్మకం పన్ను మినహాయించబడిందని, ప్రస్తుతం కేవలము నోట్ బుక్కులపయి ఈ పన్ను అమలు వున్నందున ప్రభుత్వానికి రు. 8 లక్షల ఆదాయం వస్తున్నదని మంత్రి మొదటి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

×....

మచిలీపట్టణంలో "లాల్ బహాదూర్ పురం"

మచిలీపట్టణం, మార్చి 20

మచిలీపట్టణంలోని బుట్టయ్యపేట ప్రాంతానికి "లాల్ బహాదూర్ పురం" అని నామకరణం చేయాలని ఇటీవల మామూల మున్సిపల్ కౌన్సిలు సమావేశంలో నిర్ణయించబడింది.

నిజామాబాదులో 62000 బీడీ కార్మికుల సమ్మె

నిజామాబాద్, మార్చి 20

నిజామాబాదు జిల్లా మొత్తంమీద దాదాపు 62 వేల కార్మికకుటుంబాలు కేవలం బీడీలు చుట్టి కూలీ సంపాదించుకుంటున్నారు- తువరిశ్రమను నిర్వహిస్తున్న ఫ్యాక్టరీ యజమానులు అత్యధిక లాభాలు సంపాదించటం అందరికీ తెలిసినదే-

జీవిత విద్యావసర వస్తువుల ధరలరోజురోజుకు పెరిగిపోవటంవలనకూలీలు తమ కూలీ రేట్లు (అర్బన్ ఏరియాలో వెయ్యి బీడీలకు రూ॥ 2-75 మరియు రూరల్ ఏరియాలో రూ॥ 2-65 చొ॥ న) పెంచుటకు డిమాండ్ చేయడం జరిగింది. అందుకు యజమానులు విముఖత చూపినందున విధిలేక జిల్లా మొత్తముమీద కార్మికులు ఫిబ్రవరి 28 వ తేదీనుండి నిరవధికంగా సమ్మె సాగిస్తున్నారు-

యిప్పుడు దాదాపు ఈ సమ్మెకొనసాగి వది హేనురోజులకు పైగా గడిచిపోయినప్పటికి యజమానులు మొండివైఖరి వహిస్తున్నారని కార్మికులు డిమాండ్ చేసిన కూలీరేట్లు పూర్తిగా వ్యాయ సమ్మతమైన వని పట్టణ కమ్యూనిస్టు కమిటి ప్రకటిస్తున్నది.

జిల్లా అధికారులు వెంటనే జోక్యం కలిగించుకొని సమస్యలను పరిష్కరించాలని కోరబడుచున్నది-

------

భీమునిపట్టణం రేవు అభివృద్ధికి రూ॥ 10 లక్షలు

హైదరాబాద్, మార్చి 20

విశాఖపట్టణంలోనిపురాతనభీమునిపట్టణం రేవును వాల్గో ప్రణాళికాకాలంలో అభివృద్ధి పరచే నిమిత్తం తాత్కాలిక కార్యక్రమం కింద రూ॥ 10 లక్షలను ప్రభుత్వం కేటాయించి పట్టు వేడుకావనవళలో పబ్లిక్ వర్క్స్ మంత్రి వాతమూలకంగా వెల్లడించారు. ఈ రేవు అభివృద్ధికి గ్యాబ్ డెడ్జర్‌లు, చార్జెస్‌లు ఇకరపాము గిని సమకూర్చడానికి పై మొత్తాన్ని వినియోగిస్తారు.

ఈరేవు అభివృద్ధి పథకం సంపూర్ణముగా రూపొందించిన తర్వాత పని ప్రారంభించబడగలదనిఆయనచెప్పారు.

విశాఖపట్టణం నుండి 21 మయిళ్ల దూరంలో వున్న భీమునిపట్నంరేవును డక్ పాలకులు 17 శతాబ్దములో కోట ఒక కర్మాగారముతో పాటు నిర్మించారు. విశాఖరేవు ప్రాముఖ్యం వల్ల ఈ రేవు ప్రాధాన్యము తగ్గిపోయింది.

దక్షిణ వియత్నాంకు 27.5 కోట్ల డాలర్ల సహాయం

వాషింగ్టన్, మార్చి 20

అమెరికా అధ్యక్షులు విదేశాలకు 415 మిలియన్ డాలర్లు అప్పిచ్చేబిల్లు మీద సంతకం చేశారు, ఈమొత్తంలో 275 మిలియన్ డాలర్లు దక్షిణవియత్నాంకు ఇస్తామని వైట్ హౌస్ నుండి ఒక ప్రకటన తెలుపబడింది.

దక్షిణ కొరియానుండి అదనపు బలాలు

దక్షిణవియత్నామ్‌లోవున్న దక్షిణ కొరియా సైనిక బలాలను రెండింతలు పెంచే నిమిత్తం అదనముగా 20 వేల సైనిక దళాలను పంపాలనేఅంశంపై దక్షిణ కొరియా నేషనల్ అసెంబ్లీలో 21 గంటల పాటు తీవ్రముగా చర్చ జరిగిన తర్వాత నేడు ఆమోదించిందని సియోల్ నుండి తెలిసింది.

వచ్చే జూలై నాటికి ఈ అదనపుబలాలను దక్షిణ వియత్నామ్‌కు పంపుతారు.

ఇండియా, మరి ఏడు దేశాలకు అమెరికా అత్యధిక సహాయం

వాషింగ్టన్, మార్చి 20

జూలై మొదటి తేదీతో ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరములో అమెరికా కేటాయించిన అభివృద్ధి ఋణాలలో 84 శాతం ఇండియా, పాకిస్తాన్, టర్కీ, నహా యెనిమిదిదేశాలకు లభిస్తాయి. గతదశాబ్దంలో అమెరికా నుంచి అత్యధిక ఆర్థిక సహాయం పొందిన దేశాలలో ఇండియా, పాకిస్తాన్, టర్కీలు ఉన్నాయి.

తతిమ్మా దేశాలు, బ్రెజిల్, చిలీ, కొలంబియా, దక్షిణ కొరియా, సైగోన్ రియా. వచ్చే సంవత్సరంలో దక్షిణ వియత్నామ్ అన్ని దేశాలకంటె అత్యధిక సహాయం పొందబోతున్నదనిఅమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు ఎస్. ఏ. ఐ. డి.) ఎడ్మినిస్ట్రేటర్ డేవిడ్ ఇ. బెల్ చెప్పారు.

ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల ఉపసంఘము ముందు బుధవారం నాడు సాక్ష్యమిస్తూ, శ్రీ బెల్, "పెనుకబడిన దేశాలలో కమ్యూనిస్టు దురాక్రమణ, విద్రోహ చర్యలు కారణం గానూ, తుచ్ఛాధ, అజ్ఞానం, రుగ్మతల వల్లనూ, ప్రగతి, స్వాతంత్ర్యాలు దెబ్బతింటున్నాయి, అని చెప్పారు. అమెరికన్ సహాయంద్వారా ఈ పరిస్థితుల నుంచి అయటపడవచ్చునని ఆయన చెప్పారు.

కొత్త కేటాయింపులకుగాను ప్రెసిడెంట్ జాన్సన్ 246 కోట్ల 90 లక్షల డాలర్లకోసం విజ్ఞప్తి చేశారని శ్రీ బెల్ చెప్పారు.

విద్యవల్ల సమగ్ర వ్యక్తిత్వం

ప్రత్యేక నైపుణ్యాలు మాత్రమే పనికిరావని శ్రీ చాగ్లా

విలిని (రాజస్థాన్), మార్చి 20

విద్యవల్ల సమగ్ర విజ్ఞానం గల సరళతోముఖ వ్యక్తి తయారుకావాలి గాని సంకుచితమైన ప్రత్యేక విజ్ఞానం పొందిన వ్యక్తి తయారు కారాదు అని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా తెలియజేశారు. శాస్త్రజ్ఞుడు గాని, సాంకేతిక నిపుణుడుగాని కొంత హ్యుమానిటీస్ మ కూడా ఎరిగి ఉండాలి అని ఆయన అన్నారు.

జిల్లా పెద్దలతో - సైన్స్ సంస్థ రెండో స్నాతకోత్సవములో మాట్లాడుతూ శ్రీ చాగ్లా ఈ అభిప్రాయము వెల్లడించారు. ఈ స్నాతకోత్సవంలో 464 విద్యార్థులు డిగ్రీపుచ్చుకున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సందేశం పంపారు.

ప్రేక్షకులకు గమనిక

కల్పనాలోక్స్: "కాజల్" (ఈస్ట్‌మన్ కలర్)

పూర్వపు ఒప్పందము ప్రకారము

24-3-66 వరకు మినర్వా నికింద్రాబాద్‌లో చూపబడును.

25-3-66 నుండి నటరాజ్‌లో ప్రదర్శించబడును.

4వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి ఆత్మగౌరవం

దర్శకత్వం కె. విశ్వనాథ్

నేపథ్యగీతి

దీపక్ - హైదరాబాద్ * అజంతా - నికింద్రాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-00, 5-45, 9-30

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి.

దీపక్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. వరకు.

అజంతా : ఆటల సమయములలో మాత్రమే.

మరియు శ్రీ నివాస్ - వరంగల్

ఉగాదికి గొప్ప ఆకర్షణ

23-3-66 బుధవారం 11-00 గం.కు మార్నింగ్ షో తో ప్రారంభం

జాయకీజాయక పాత్రలలో మీ అభిమాన అందాల సుందరి బి. సరోజాదేవి శకుంతలగా, ప్రేమపాత్రుడు ఎన్. టి. రామారావు దుష్యంతుడుగా నటించిన విశిష్ట చిత్రం.

రాజ్యం వారి శకుంతల

నిర్మాతలు శ్రీధరరావు..రాజ్యం

దర్శకత్వం కె.కామేశ్వరరావు B.A

సంగీతం: ఘంటసాల

మాటలు: సముద్రాల

తా॥ ఎన్.టి. రామారావు, బి.సరోజాదేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ * సాగర్ * రాజేశ్వర్

హైదరాబాద్ హైదరాబాద్ నికింద్రాబాద్

బుధవారం 23 నుండి 27 ఆదివారంవరకు రోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ రమేష్-నిజామాబాద్

నేటి రాత్రి నేటి రాత్రి

కల్పనాలోక్స్: "కాజల్" (ఈస్ట్‌మన్ కలర్)

తా: మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని, సైలేష్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, తివారి ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి

దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి

పాటలు: సాహిర్

లిబర్టీ హైదరాబాద్

ప్రకాష్ (మంగళ్‌హాట్), హైదరాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-30, 3-00, 6-15, 9-30

మినర్వా - నికింద్రాబాద్

కాంప్లిమెంటరీలు పూర్తిగా రద్దుచేయబడినవి.

— హేమ ఫిల్మ్స్ ఎక్స్ఛేంజి (తెంగుతూర్) ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

Eidted printed andpublished by N. Narothama Reddy M. A. for theGolkonda publications, Ltd At Golkonda printing press Hyderabad(A.p.)